RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



08 మార్చ్ 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:238



RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



08 మార్చ్ 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:238

# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనలనే కీలకం రేవంత్‌రెడ్డి






అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన.. కీలక మైన ఈ మూడింటి సమ్మిళితమైన విధానం కొనసాగించడమే తెలంగాణ మాడల్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పోటీ ఇప్పుడు దేశంలోని ముంబై, బెంగుళూరు, ఢిల్లీ నగరాలతో కాదని, న్యూయార్క్, సియోల్, టోక్యో వంటి అంతర్జాతీయ నగరాలతో పోటీ అని చెప్పారు.ముఖ్యమంత్రి ఢిల్లీలో IndiaToday Conclave-25 లో పాల్గొన్నారు. ఈ వేదికపై ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ ఇండియా టుడే ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ప్రీతి చౌదరి గారు అడిగిన అనేక సమకాలీన అంశాలపై రేవంత్ రెడ్డి గారు స్పష్టమైన సమాధానాలిచ్చారు. గుజరాత్ రాష్ట్రానిది టెస్ట్ మ్యాచ్ మాడల్ అయితే, తెలంగాణది ట్వంటీ ట్వంటీ మాడల్ అని ఒక ప్రశ్నకు సమాధానంగా అభివర్ణించారు. అనేక అంశాలపై అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానంగా...

“30 వేల ఎకరాల్లో అంతర్జాతీయస్థాయి అత్యంత అద్భుతమైన ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేశాం. అయిదు సంవత్సరాల తర్వాత హైదరాబాద్ నగరాన్ని చూడండి.

హైదరాబాద్ నగరాన్ని ముంబై, బెంగుళూరు, ఢిల్లీతో పోల్చుకోవడం లేదు. న్యూయార్క్, సియోల్, టోక్యో వంటి అంతర్జాతీయ నగరాలతో పోటీ పడుతున్నాం. తెలంగాణ మాడల్‌తో ఎవరూ పోటీ పడలేరు. హైదరాబాద్ అభివృద్ధి ఒక్కరోజులో సాధ్యమైంది కాదు. కుతుబ్ షాహీ కాలం నుంచి ఈ నగరానికి 450 ఏళ్ల చరిత్ర ఉంది. ప్రభుత్వాలు మారినా, ముఖ్యమంత్రులు మారినా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి.

పెట్టుబడుల విషయంలో గుజరాత్ తరహాలోనే దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మిగతా రాష్ట్రాలకు కూడా రాయితీలు ప్రకటించాలి. రాష్ట్ర ప్రజలు మాపై నమ్మకం ఉంచినందున రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై అడగటం మా బాధ్యత. తెలంగాణకు 7 లక్షల కోట్ల అప్పులున్నాయి. 2014 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 69 కోట్లు మాత్రమే అప్పులుండేవి. ప్రస్తుతం తెలంగాణ ఆదాయం నెలకు 18,500 కోట్లు మాత్రమే. జీతాలకు, అప్పులపై అసలు వడ్డీలకే 13 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం కనీసం నెలకు 500 కోట్లు కేటాయించలేని పరిస్థితులున్నాయి. ఇలాంటి అంశాలపై జాతీయస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది. 2026 లో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టడానికి ముందు అన్ని రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకోవాలి. దీనిపై ముందు చర్చ జరగాలి. రాజకీయ కోణంలో దక్షిణాదికి నష్టం జరిగే నిర్ణయాలు సరికాదు.

దేశంలో కులగణన ఎందుకు జరగకూడదు. అందులో తప్పేముంది. బీసీల జనాభాను ఎందుకు లెక్కించకూడదు. ఎస్సీ, ఎస్టీ లెక్కలు తేల్చినట్టుగానే బీసీల గణాంకాలు సేకరించడంలో ఇబ్బందేంటి. వారి డిమాండ్ సమంజసమైనప్పుడు బీసీ జనాభా ప్రాతిపదికన వారికి రిజర్వేషన్లు కల్పించడంలో తప్పేముంది. ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఓబీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వకూడదు. హిందీ నేర్చుకోవడమన్నది ఒక ఐచ్ఛికంగా మాత్రమే ఉండాలి. బలవంతంగా రుద్దకూడదు. కాలేజీల్లో ఫ్రెంచ్, జర్మనీ వంటి ఎన్నో భాషలు ఉన్నాయి. ఎవరికి ఏదిష్టముంటే దాన్ని నేర్చుకుంటారు. హిందీని నేర్చుకోవడాన్ని వ్యతిరేకించడం లేదు. బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించవద్దనేదే మా అభిప్రాయం. హిందీ నేర్చుకోవడం వల్ల ప్రయోజనం ఉందంటే నేర్చుకుంటారు. హైదరాబాద్ వేదికగా ఒలంపిక్ క్రీడలు నిర్వహించడానికి అవకాశం ఇవ్వాలని ప్రధానమంత్రి మోదీ కి విజ్ఞప్తి చేశాం. క్రీడలకు హైదరాబాద్ ఒక మంచి కేంద్రం. ప్రపంచ మిలటరీ గేమ్స్, నేషనల్ గేమ్స్, ఏషియన్ గేమ్స్ హైదరాబాద్‌లో నిర్వహించాం. ఎంతో మంది ప్రపంచ స్థాయి క్రీడాకారులు తెలంగాణ నుంచి ఉన్నారు. హైదరాబాద్, అహ్మదాబాద్‌లలో ఏది ఉత్తమమైన నగరమో అంతర్జాతీయ ఒలింపిక్ అసోషియేషన్ నిర్ణయించాలి.” అని ముఖ్యమంత్రి గారు అన్నారు.

## మహిళా దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

సికింద్రాబాద్.. శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్ లో ప్రభుత్వం తరఫున జరుగుతున్న ఏర్పాట్లను స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు.అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన సీతక్క అధికారులకు పలు సూచనలు చేశారు.సభకు వచ్చే మహిళలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు వుండాలని అధికారులకు సూచించారు.లైటింగ్, తాగునీరు ఇతర సదుపాయాల కల్పనలో ఎక్కడ లోపం తల్లెత్త కుండా చర్యలు చేపట్టాలని అదేశాలు జారీ చేశారు. వేసవికాలం నేపథ్యంలో తగు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

## ఎమ్మెల్సీ రేసులో రాంశెట్టీనరేందర్



**స్టేట్ బ్యూరో ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రంలో టీచర్ ఎమ్మెల్సీ గ్రాడ్యువేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగి పోవడంతో శాసనసభ్యుల ఎమ్మెల్సీ స్థానాలకు నోటీఫికేషన్ వెలువడడంతో అన్ని పార్టీలలో ఆశావాదులకు ఆశలు కల్గాయి.5 స్థానాలకు పోటీ ఉండడటంతో తెలంగాణా అసెంబ్లీ బలబలాలను బట్టీ 4 స్థానాలు కాంగ్రెస్ పార్టీకి ఒక స్థానం టీఆర్ఎస్ పార్టీకి దక్కే అవకాశం ఉన్నది.ఇటీవలే నూతనంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా నియమితులైన మీనాక్షీనటరాజన్ సమీక్షా సమావేశాలు నిర్వహించడం పార్టీలు పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు లభిస్తాయని పార్టీని వీడకుండా ఉన్న సీనీయారిటీ నాయకులకు ప్రాధాన్యత లబిస్తుందని అని అన్నారు.తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పోక్స్‌పర్సన్ రాంశెట్టీ నరేందర్ 38 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీని అంటగట్టుకుని ఉన్నారు.ఇపుడు జరగబోయే శాసనసభ్యుల ఎమ్మెల్సీ కోటాలో తనకు అవకాశం ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు.పార్టీ పెద్దలకు తన కోసం తాను చేసిన సేవలను గుర్తించాలని వివరిస్తున్నరు.కాంగ్రెస్ పార్టీలా 38 సంవత్సరాలలో తాను చేసిన పనులు పదవులు వివరిస్తున్నారు. ఆ వివరాలు ఆంధ్రప్రదేశ్ జోనల్ డైరెక్టర్ ఆఫ్ సివిల్ సప్లై 1993. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 1985 నుంచి 1987 వరకు ,హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా 1987 -1994 వరకు , 1994లో టెలిఫోన్ అడ్వైజరీ బోర్ట్ మెంబర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో,వైజాగ్ , శ్రీకాకుళం ,విజయనగరం,వరంగల్ మరియు చిత్తురు జిల్లాల యూత్ కాంగ్రెస్ జిల్లాల ఇంఛార్జ్‌గా కాంగ్రెస్ పార్టీకి సేవలందించారు.1987 నుండి 2000 వరకు కాంగ్రెస్ పార్టీ కొరకు చేసిన పోరాటాలలో తన పైన నమోదు అయిన 9 కేసులకు గాను న్యాయస్థానాల చుట్టూ న్యాయం కోసం పోరాడినాడు.గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోరాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా 900 వీడీయోలను విడుదల చేసినారు.గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన రాంశెట్టీ నరేందర్ వయసు 60 సంవత్సరాలు ఇంటర్మీడీయేట్ వరకు చదివినారు. బీసీ డీ మున్నూరు కాపు కులం గోషామహల్ నియోజక వర్గం నివాసం.ఎమ్మెల్సీ రేసులో ఉన్న రాంశెట్టీ నరేందర్‌కు పార్టీలో క్రమశిక్షణ గల నాయకునిగా పేరున్న తన సామాజిక వర్గమయిన మున్నూరు కాపు కులసంఘం మద్దతు తెలుపుతూ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కుల సంఘం తరుపున రాంశెట్టీ నరేందర్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని లేఖ రాశారు.

## వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**పాలేరు ప్రతినిధి మార్చి 7 (ప్రజాబలం)** పాలేరు నియోజకవర్గం వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు.అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్దితో పని చేస్తోంది.ఇచ్చిన ప్రతి మాటను హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు

## పిల్లలకు క్రమశిక్షణ, చదువు, సంస్కారాన్ని నేర్పాలి

### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ,మహిళల ఐక్యతే విజయానికి సోపానం

### డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

### మహిళలు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి: కమిషనర్ ఇలంబర్తి



వార్తా 4 లో

# కమలం గూటికి విజయసాయిరెడ్డి

విశాఖపట్టణం, మార్చి 7,మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వైసీపీతో పాటు తన ఎంపీ పదవికి కూడా హఠాత్తుగా రాజీనామా చేశారు. ఇక తాను రాజకీయాలకు దూరమని హార్టికల్చర్ చేసుకుంటానని ప్రకటించారు. అన్నట్లుగానే ఆయన రాజీనామా చేసి కొన్నాళ్లు కనిపించకుండా పోయారు. ఈ మధ్యలో ఆయన కొన్ని రహస్య సమావేశాలు నిర్వహించారు. కానీ వివరాలు బయటకు రాలేదు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్‌ను కూడా కలిశారు. కంది ఐఐటీకి వచ్చిన ఆయనకు ప్రోటోకాల్ లేకపోయినా ఆయన వద్దకు వెళ్లి మరీ ఆహ్వానించడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఆయనకు ఎందుకు అవకాశం వచ్చిందో మెల్లగా కన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు శాశ్వతంగా దూరం కాలేదు. ఆయన  కొంత విరామం తీసుకోవాలనుకున్నారు. ముఖ్యంగా వైసీపీకి రాజీనామా చేసిన వెంటనే మరో పార్టీలో చేరితే అనేక ప్రశ్నలు వస్తాయని అందుకే కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని అనుకున్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు అన్నీ మాట్లాడుకున్న తర్వాతనే రాజీనామా చేశారని ప్రస్తుతం ఓ క్లారిటీ వచ్చిందని అంటున్నారు. ఆయన బయటకు కనిపించకపోయినా..తెలియకపోయినా బీజేపీ పెద్దలతో నిరంతరం టచ్ లో ఉంటున్నట్లుగా తెలుస్తోంది. తాను రాజీనామా చేసిన రాజ్యసభ సీటును మళ్లీ ఆయన కోరుకోవడడం లేదు. పదవి లేకపోయినా పర్వాలేదు ఆయన బీజేపీలో చేరాలనుకుంటున్నారు. అందుకే తను రాజీనామా చేసిన స్థానంలో ఉపఎన్నిక జరిగిన వెంటనే ఆయన బీజేపీలో చేరేందుకు ప్రణాళికలు సిద్దం చేసుకుంటారని చెబుతున్నారు.ఇప్పటి వరకూ ఉన్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ లేదా జూలై నెలల్లో బీజేపీ తీర్థాన్ని పుచ్చుకునేందుకు విజయసాయిరెడ్డి రెడీ అయ్యారని అంటున్నారు. బీజేపీ పెద్దలు కూడా ఈ అంశంపై సానుకూలంగా ఉన్నారని.. అలా డీల్ మాట్లాడుకున్నందునే రాజీనామా చేశారని అంటున్నారు. అయితే విజయసాయిరెడ్డిని పార్టీలో చేర్చుకోవడంపై కూటమి పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ఆయన తన పదవికి రాజీనామా చేసినప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గురించి చాలా పద్దతిగా మాట్లాడారు. వారిపై తాను చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయాల్లో భాగంగా చేసినవే తప్ప.. వ్యక్తిగతంగా తనకు వారితో మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. విజయసాయిరెడ్డిపై అనేక కేసులు ఉన్నాయి. జగన్ అక్రమాస్తుల కేసుల్లో ఆయన ఏ2గా ఉన్నారు. అలాగే కాకినాడ  పోర్టును బెదిరించి రాయించుకున్నారన్న కేసుల్లోనూ ఇటీవల ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇంకా అనేక స్కాముల్లో ఆయన  పేరు ఉందని ప్రచారం జరుగుతున్న సమయంలోఆయన వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఇప్పుడు బీజేపీలోనే చేరాలనుకుంటున్నారు. ఆయనను చేర్చుకుంటారా లేదా అన్నదానిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

# అమరావతి అప్పులకు లైన్ క్లియర్

విజయవాడ, మార్చి 7, రాజధాని నిర్మాణానికి సేకరించిన భూముల్ని విక్రయించడం ద్వారా నిధులు సమీకరిస్తామని, ప్రజలపై ఎలాంటి భారాలు మోపమని ఏపీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

అమరావతి నిర్మాణంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ వ్యాఖ్యల్ని నారాయణ ఖండించారు. మరోవైపు అమరావతి రుణాలకు లైన్ క్లియర్ అయ్యింది.అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంత మేర అమ్మడం ద్వారా రాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ వివరించారు. మరోవైపు అమరావతి రుణాల మంజూరులో ఎదురవుతోన్న సాంకేతిక సమస్యలను అధిగమించినట్టు సిఆర్‌డిఏ ప్రకటించింది. రాజధాని అప్పులపై ఆర్థిక సంస్థలు సంతృప్తి చెందినట్టు సీఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని చెప్పారు. అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియాతో మాట్లాడారుఅమరావతి రాజధాని నిర్మాణానికి హడ్కో, ప్రపంచ బ్యాంకు, ఒఎవిః తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దని, నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ఉండాలని సీఎం భావిస్తున్నారని, అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నమని చెప్పారు.రాష్ట్ర బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని, అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి వివరించారు. రాజధాని విషయంలో పారదర్శకంగా ఉంటామని, ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు.గాఖీ రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని, గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని చెప్పారు. 217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు.

50 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో 1000 నుంచి 1200 ఎకరాల్లో అంతర్జాతీయ యూనివర్సిటీలు, పాఠశాలలు, పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు.అమరావతి నిర్మాణానికి ప్రపంచ ఆర్థిక సంస్థలు ఇప్పటికే రుణాలను మంజూరు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. పలు అంతర్జాతీయ సంస్థలతో పాటు హడ్కో కూడా భారీగా రుణాలను ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ క్రమంలో రాజధాని నిర్మాణం, రాజకీయ అభ్యంతరాలపై రుణాలను మంజూరు చేసే సంస్థలకు పలువురు ఫిర్యాదు చేశారు. అమరావతి నిర్మాణంపై రాజకీయంగా ఏకాభిప్రాయం లేదని ఫిర్యాదు చేయడంతో నిధుల విడుదలలో జాప్యం జరిగింది. డిసెంబర్ నాటికి రుణాలకు సంబంధించిన నిధులు విడుదల కావాల్సి ఉండగా అందులో జాప్యం జరిగింది.ఊ మంజూరులో జరుగుతున్న జాప్యంపై సిఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు వివరణ ఇచ్చారు. రుణాల మంజూరుపై వ్యక్తమైన అభ్యంతరాలకు వివరణ ఇచ్చినట్టు స్పష్టం చేశారు. అయా సంస్థల ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. రుణాల విడుదలకు సంబంధించిన ప్రక్రియ కొలిక్కి వచ్చిందని బ్యాంకు ఖాతాలు కూడా సిద్ధమైనట్టు తెలిపారు. రుణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేవని కన్నబాబు వివరించారు.

# పదవుల కోసం పాకులట..?

విజయవాడ, మార్చి 7, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇప్పటికైనా పదవుల కోసం పాకులాడుకుండా ప్రజాసమస్యలను పట్టించుకోవడం మేలు. కేవలం ప్రతిపక్ష హోదా కోసం పట్టుపట్టకుండా జనం బాట పడితే మేలంటున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇప్పుడు అసెంబ్లీకి పోనంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప రానంటున్నారు. ఎవరి మీద అలక? జనం మీదనా? లేక ప్రతిపక్ష హోదా ఇవ్వని అధికార పార్టీ మీదనా? అన్నది ప్రజలు ఆలోచించుకునే అవకాశముంది. ఎన్నికలు ముగిసి ఏడాదవుతుంది. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను అసెంబ్లీకి రానంటూ జగన్ మొండి కేసి కూర్చుకున్నారు. అనర్హత వేటు పడుతుందని ఒక రోజు వెళ్లి రావడం మిగిలిన రోజుల్లో సభకు డుమ్మా కొట్టడం జగన్ కు అలవాటుగా మారింది. అయితే ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప సభకు వెళ్లరా? లేకపోతే ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప సమావేశాల్లో పాల్గొనరా? ప్రజా సమస్యల కంటే పదవులపైనే జగన్ ఎక్కువ మక్కువ చూపుతున్నారన్న అభిప్రాయం ప్రజల్లో కలిగేందుకు ఎక్కువ అవకాశముంది. ప్రతిపక్ష హోదా ఉంటే అసెంబ్లీలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఇస్తారన్నది జగన్ వాదన. అలా మాట్లాడకుండా అధికార పార్టీ జగన్ ను అడ్డుకుంటే అది ఆయనకే సానుభూతి కలుగుతుంది. మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వకపోతే అప్పుడే వాకౌట్ చేసి బయటకు వచ్చి మీడియా సమావేశం పెట్టొచ్చు... కానీ జగన్ అలా చేయడం లేదు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే తాను రానంటూ చిన్నపిల్లాడు మంకు పట్టునట్లు వ్యవహరిస్తుండటం కూడా చూసే వారికి ఇబ్బందికరంగా ఉంది. సభలో ఏదైనా అవమానం జరిగితే సభ నుంచి శపథం చేసి బయటకు రావచ్చు. కానీ పదవి ఇవ్వడం లేదంటూ తాను పోనంటూ మొరాయించడం జగన్ ఆలోచన ఎటు వెళుతుందన్నదానికి మాత్రం వైసీపీ నేతలకే అర్థం కావడం లేదు. తాను వెళ్లకుండా, తన పార్టీ గుర్తు మీద గెలిచిన మిగిలిన పది మంది ఎమ్మెల్యేలకు కూడా జగన్ ఇదే సూత్రాన్ని అమలు చేస్తున్నారు. తాను చెడింది కాకుండా.. తన తోటి ఎమ్మెల్యేలను కూడా సభకు వెళ్లకుండా నిలువరించడం ఎందుకన్న ప్రశ్న వినపడుతుంది. వాళ్లు ఇవ్వమంటున్నా.. ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడం ఎందుకని కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇక వైఎస్ జగన్ జనంలోకి వెళ్లాల్సిన సమయంలో ఇటు బెంగళూరు టు అమరావతి చక్కర్లు కొడుతూ కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు సొంత పార్టీ నుంచే వినపడుతున్నాయి. ఇక్కడ కూర్చుని అధికార పార్టీపై విమర్శలు చేసే కన్నా జనంలోకి వెళ్లి తేల్చుకుంటే అది ప్లస్ గా మారుతుందని సూచిస్తున్నారు. కానీ జగన్ మాత్రం సంక్రాంతి నుంచి జిల్లాల పర్యటనలు వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు ఉగాది అంటున్నారు. ఉగాది నాటికి కూడా జనంలోకి రావడం డౌట్ గానే ఉంది. ఎందుకంటే ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో ఇంత ముందు జనంలోకి వెళ్లడం వృధా ప్రయాస అని జగన్ భావిస్తున్నట్లుంది. కానీ ఈలోపు క్యాడర్ తో పాటు నేతలు కూడా చేజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు జగన్ చెవికి సోకడం లేదు

# సీసీ కెమెరాలను పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

తిరుపతి రైల్వే స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ  వి. హర్షవర్ధన్ రాజు పరిశీలించారు.  తరువాత  ఈస్ట్ పోలీస్ స్టేషన్లో  కర్నాలు వీధి నుండి పూర్ణకుంభం సర్కిల్ వరకు ఏర్పాటుచేసిన 19 కెమెరాలను ఎస్పీ  పరిశీలించారు.  భూదేవి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన  12 సీసీ కెమెరాలను స్వయంగా పరిశీలించారు.  సిసి కెమెరాలు క్వాలిటీ సంబంధించి క్లారిటీగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన  సహించేది లేదని హెచ్చరించారు. అంతేకాకుండా కనక భూషణం లేఔట్ లో గల పద్మావతి  పార్కు, గోపాల్ రాజ్ కాలనీ, సీతమ్మధార రోడ్డు, శాంతినగర్ కాలనీలోని ప్రజలతో మాట్లాడారు. తిరుపతిలో పోలీసింగ్ పనితీరు ఎలా ఉంది..? ప్రతిరోజు రాత్రి సమయంలో నైట్ బీట్ పోలీసులు వస్తున్నారా..? లేదా .?అనే విషయాన్ని కాలనీలోని మహిళలను అడిగి తెలుసుకున్నారు.  రాత్రి సమయంలో ఆకతాయిలు ఎవరైనా అల్లరి చేస్తున్నారా..? అలాంటివి ఉంటే వెంటనే తమ దృష్టి తీసుకురావాలని మహిళలకు సూచించారు.  పోలీస్ పరంగా మీకు ఎమైన సమస్యలు ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.  స్థానిక పోలీసులు స్పందించని పక్షంలో ఫోన్ ద్వారా గాని స్వయంగా తన కార్యాలయానికి వచ్చి గాని తెలపాలని కాలనీ వాసులకు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై   నిఘా ఉంచుతామని తెలిపినారు. ప్రశాంతతకు నిలయమైన తిరుపతిలో ఎవరైనా రాత్రి సమయంలో గానీ, పగలు సమయంలో గానీ ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో  బీ హేమంత్ ట్రైనీ  ఐపిఎస్, కె రవి మనోహర ఆచారి, అదనపు ఎస్పీ పరిపాలన,  శ్రీలత డిఎస్పి మహిళ  పిఎస్   సాధిక్ అలీ   సిఐలు, ఎస్సైలు  పాల్గొన్నారు

# పిల్లలకు క్రమశిక్షణ, చదువు, సంస్కారాన్ని నేర్పాలి

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

## మహిళల ఐక్యతే విజయానికి సోపానం: డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

## మహిళలు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి: కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిమార్చి 07**: మహిళలకు మహిళలే స్నేహితులని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఇలంబర్తి, ఇతర మహిళా ఉన్నతాధికారులతో కలిసి మేయర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... పలు రంగాలలో విజయాలు సాధించి ఉన్నతంగా రాణించిన మహిళా మణులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి మహిళలో ఏదో ఒక నైపుణ్యత ఉంటుందని, దానికి మెరుగు పెట్టి అందులో రాణించాలన్నారు. ధైర్యం, స్థైర్యం, ఆత్మ నిబ్బరంతో ముందడుగు వేయాలని ఉద్బోధించారు. ప్రతి ఇంటిలో తల్లి తన పిల్లలకు క్రమశిక్షణ నేర్పాలని, చదువు, సంస్కారంతో పాటు సభ్య సమాజంలో ఏ విధంగా నడుచుకోవాలో నేర్పాలని సూచించారు. తల్లిగా ప్రతి మహిళ తమ పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. అందివచ్చిన అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నతంగా ఎదగాలన్నారు.

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలు ఐక్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలుగుతారన్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవానల్నారు. మహిళ బాగుంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందన్నారు.

కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... సమాజంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఇంటి నిర్వహణను మొదలుకొని ఒక పెద్ద సంస్థను నిర్వహించడం వరకు మహిళలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు ఉన్నతంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మహిళా తల్లిగా మొదలుకొని అన్ని పాత్రలను అవలీలగా నిర్వహిస్తూ సమాజంలో కీలకంగా మారిందన్నారు. ఈ సందర్భంగా ఆయన బాల్యంలో తన తల్లి ఇంటి నిర్వహణలో ఏవిధంగా కష్టపడేదన్న విషయాన్ని, అదేవిధంగా ఆయన జీవిత భాగస్వామి కో-ఆర్డినేషన్ ను గుర్తు చేసుకున్నారు. ప్రతి మహిళా తన కుటుంబంతో పాటు తన ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి మహిళకు పనిచేసే చోట అన్ని వసతులతో పాటు భద్రతగా, స్వేచ్ఛగా ఫీలయ్యేలా ఉండాలన్నారు. జీహెచ్ఎంసీలో మహిళలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీలో మహిళల హెల్త్ చెకప్ కు సంబంధించి రెగ్యులర్ గా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఫైనాన్స్ అడిషనల్ కమిషనర్ కు సూచించారు. మహిళలందరూ మరింత ఉన్నతంగా ఎదిగి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అంతకు ముందు మహిళా ఉద్యోగులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా 30 సర్కిళ్లలో ఉత్తమ సేవలు అందించిన మహిళా శానిటరీ వర్కర్లను మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా ఉద్యోగులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు పంకజ, సుభద్రాదేవి, అలివేలు మంగతాయారు, సరోజ, గీతా రాధిక, జాయింట్ కమిషనర్ ఉమా ప్రకాష్, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, డి సి ప్రశాంతి వివిధ విభాగాల మహిళా హెచ్.ఓ.డి లు, డి.సి లు, ఏ.ఎం.సి లు, ఉద్యోగిణులు, శానిటరీ మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంత ఫీల్ గుడ్డేనా...

విజయవాడ, మార్చి 7, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏదో జరిగిపోతుందని అందరూ ఊహించారు. కానీ ఇచ్చిన హామీలు అమలుపరుస్తామని చెబుతున్నప్పటకీ పెద్దగా అమలు కాలేదు. పింఛన్ల మొత్తాన్ని నాలుగు వేల రూపాయలుకు పెంచడం మినహా పెద్దగా ఒరిగిందేమీ లేదన్న కామెంట్స్ క్షేత్ర స్థాయిలో వినపడుతున్నాయి. మరోవైపు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకుంటున్నా మహిళలు అంత సంతోషంగా లేరన్నది కూడా అంతే వాస్తవం. అంతకు మించి ఇప్పటి వరకూ ఏ పథకాన్ని అమలు చేయకపోవడం.. అదిగో.. ఇదిగో అంటూ తేదీలు మారుస్తూ కాలయాపన చేస్తుండటంతో ప్రజలపై కూటమి ప్రభుత్వం పట్ల ఆశలు సన్నగిల్లినట్లే కనపడుతుంది ఇక ప్రధానమైన వర్గం రైతులు కూడా ఆందోళనలో ఉన్నారు. ఏ పంటకు సరైన గిట్టుబాటు ధర రాకపోవడంతో గతమే మేలన్న అభిప్రాయానికి అన్నదాతలు వచ్చే అవకాశముంది. మిర్చి రైతులను ఆదుకుంటున్నామని ప్రభుత్వం హడావిడి చేసిన ప్రకటనలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఏ పంటకు సరైన ధర లభించడం లేదని రైతాంగం ఆందోళన చెందుతుంది. మరొక వైపు అన్నదాత సుఖీ భవ పథకాన్ని ఇస్తామని ప్రకటిస్తున్నా తమ ఖాతాల్లో పడేంత వరకూ ఎవరికీ నమ్మకం లేదు. అందులో ప్రతి పథకంలో లబ్దిదారుల ఎంపిక ఎలా ఉంటుంది? తమ పేరు అందులో ఉంటుందా? లేదా? అన్న సందేహాలు కూడా కర్షకులకు కంటి మీద కునుకులేకుండా పోయింది. ఇక మహిళలకు ఉచిత బస్సు పథకం ఊసే లేకపోవడంతో పాటు పద్దెనిమిదేళ్లు నిండిన వారికి ప్రత్యేకంగా నిధులు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దాని పేరు కూడా తలవడం లేదు. గత వైసీపీ హయాంలో ఏదో ఒక రూపంలో డబ్బులు వచ్చేవి చేతుల్లో ఉండేవి. కానీ ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా తమకు అందలేదన్న నిరాశా, నిస్పృహలు అయితే బాగా కనపడుతున్నాయి. ఏ పథకాన్ని అమలు చేయాలన్నా నిధులు లేవని ప్రభుత్వం పదే పదే చెబుతుండటంతో తమకు ఇప్పట్లో అవి దరి చేరే అవకాశం లేదన్న నిర్ణయానికి వచ్చారు. అయితే అధికార పార్టీని ఏమీ అనలేక, తమలో తాము మహిళలు ఆర్థికంగా చితికిపోక తప్పదన్న నిర్ణయానికి వచ్చినట్లుంది.. ఇక గత వైసీపీ ప్రభుత్వంలోనూ జగన్ ఇలాగే భావించారు. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ఎక్కువగా ఉందని, తనను పథకాలే తిరిగి గెలిపిస్తాయని జగన్ గట్టిగా నమ్మారు. కానీ ఎన్నికల ఫలితాలను చూసిన తర్వాత మైండ్ బ్లాంక్ అయింది. ఇప్పుడు కూడా కూటమి పార్టీల పరిస్థితి అలాగే ఉంది. ఈయన కంటే ఆయనే బెటర్ అన్న భావనకు ప్రజలు వచ్చే అవకాశముంది. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో తీసుకెళుతున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో జనం మాత్రం అంతగా సంతృప్తికరంగా లేరన్నది వాస్తవం. అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొంత ఇబ్బందులు పడుతున్నారు. జనంలోకి వెళ్లి వారికి నచ్చ చెబుదామన్న చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. కొన్నిచోట్ల మహిళలు ఎమ్మెల్యేలను నిలదీస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా అధికారుల నుంచి వచ్చే నివేదికలను కాకుండా క్షేత్రస్థాయి కార్యకర్తల ఒపీనియన్ తీసుకుంటే మంచిదన్న సూచనలు వెలువడుతున్నాయి

# మాగంటి రిటైర్మెంట్...?

ఏలూరు, మార్చి 7, ఏలూరు మాజీ పార్లమెంటు సభ్యుడు మాగంటి బాబు రాజకీయంగా ఇబ్బందులు పడుతున్నట్లే కనిపిస్తుంది. ఆయన ఇక ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకునట్లేనని చెప్పకతప్పదు. చంద్రబాబు పార్లమెంటు సీటును గత ఎన్నికల్లో మాగంటి బాబుకు ఇవ్వకుండా పక్కన పెట్టారు. బీసీలకు ఇవ్వాల్సి రావడంతో పాటు గుంటూరు, నరసరావుపేట, విజయవాడ వరసగా ఒకే సామాజికవర్గం నేతలకు టిక్కెట్లు ఇవ్వడంతో ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం టిక్కెట్ విషయంలో చంద్రబాబు మొన్నటి ఎన్నికల్లో ప్రత్యేకతను పాటించారు. యనమల రామకృష్ణుడి అల్లుడికి ఆ సీటును కేటాయించడంతో మాగంటి బాబుకు టిక్కెట్ దూరం అయిందనే చెప్పాలి. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి వచ్చే సరికి మాగంటి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు ఈసారి చంద్రబాబు పక్కన పెట్టటానికి అనేక కారణాలున్నాయి. కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్నది ఆయన అభిప్రాయం. అయితే మాగంటి కుటుంబానికి ఇక ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక ప్రత్యేకత ఉంది. ఆయన తండి దగ్గర నుంచి ఆయన వరకూ రాజకీయాల్లో కొనసాగారు. 1998 ఎన్నికల్లో ఏలూరు ఏంపీగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మాగంటి బాబు 2009లో టీడీపీ తరుపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తిరిగి 2014లో అదే స్థానం నుంచి గెలిచారు. 2019లో ఓటమి పాలయ్యారు. అయితే మాగంటి కుటుంబంలో వరస విషాదాలు చోటు చేసుకోవడంతో కొంత పార్టీ కార్యక్రమాలకు దూరమైనా ఎన్నికలకు ముందు యాక్టివ్ అయ్యారు.. అయితే ఎక్కువ మంది శాసనసభ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు మాగంటి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించడంతో పాటు సామాజిక వర్గాల సమీకరణ మాగంటికి టిక్కెట్ రాకుండా పోయింది. అయితే టిక్కెట్ రాకపోయినా తనకు ఏదో ఒక పదవి లభిస్తుందని మాగంటి బాబు భావించారు. రాజ్యసభ కానీ, ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని పలు మార్లు చంద్రబాబుకు మాగంటి మొర పెట్టుకున్నారు. కానీ ఏడాది గడుస్తున్నా మాగంటి బాబు గురించి టీడీపీ అధినాయకత్వం పెద్దగా పట్టించుకోవడం లేదన్న అభిప్రాయం ఆయన సన్నిహితుల్లో వ్యక్తమవుతుంది. మొన్నామధ్య మాగంటి బాబు జనసేన నేత పవన్ కల్యాణ్ ను కలవడం కూడా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నా ఇప్పటి వరకూ సానుకూలత ఫలితం రాలేదు.అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ మాగంటి బాబుకు ఆయన సామాజికవర్గమేఆయనకు శాపంగా మారిందని చెప్పాలి. టిక్కెట్ రాకోవడం దగ్గర నుంచి పదవులు అందకపోవడం వరకూ ఆయనకు క్యాస్ట్ అడ్డుపడుతుందని చెప్పాలి. కూటమి ప్రభుత్వం పది కాలాల పాటు కొనసాగాలంటే ఎక్కువ మంది బలహీన వర్గాలకు పదవులు ఇవ్వాలన్న పార్టీ అధినాయకత్వం ఆలోచనతో పాటు సీనియర్ నేతలకు కాదని, యువతరానికి అవకాశం ఇవ్వడమే లక్ష్యంగా అధినాయకత్వం అడుగులు వేస్తుండటంతో మాగంటి బాబుకు ఇక పొలిటికల్ కెరీర్ లేనట్లేనని అనిపిస్తుంది. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలో గెలిచిన అనేక మందిలాగానే మాగంటి కూడా నిలిచిపోయే అవకాశముంది.

# పోసాని ... తర్వాత ఎవరు...

ఒంగోలు, మార్చి 7, కేసుల భయంతో వైసీపీ నేతలు వణికిపోతున్నారంట. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో మొదలైన అరెస్టుల పర్వం కొనసాగుతూనే ఉంది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై వరుసగా నమోదవుతున్న కేసులతో ఆయనకు ఇప్పట్లో బెయిల్ లభించే అవకాశం లేదంటున్నారు. తాజాగా.. సినీ నటుడు, వైసీపీ నేత, బూతుల సామ్రాట్ పోసాని కృష్ణమురళిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రజలు, పార్టీ కేడర్‌ను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదలి పెట్టబోమని శాసనమండలిలో మంత్రి నారా లోకేష్ ప్రకటించగానే పోసాని రూపంలో మరో వికెట్ పడటంతో.. నెక్స్ట్ ఎవరో అని వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారంట.మంత్రి నారా లోకేష్ శాసనమండలిలో చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా యాక్షన్ పార్ట్ కొనసాగుతోంది. వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టారో.. వారిని వదిలే ప్రసక్తే లేదని.. టైం.. డేట్ కూడా రాసుకోండి అంటూ మంత్రి నారా లోకేశ్ మండలిలో ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి తాజాగా వ్యాఖ్యానించారు. తద్వారా త్వరలో మరికొంత మంది వైసీపీ నేతలు అరెస్టు కాబోతున్నారని లోకేష్ క్లియర్ కట్ గా చెప్పారు. దీంతో అధికారంలో ఉన్నంత కాలం ఇష్టానుసారం చెలరేగి పోయిన వైసీపీ నేతలు వణికిపోతున్నారు. ఎవరు ఎప్పుడు కటకటాల పాలుకావాల్సి వస్తుందోనని భయపడుతున్న పరిస్థితి.మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో మొదలైన అరెస్టుల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై వరుసగా కేసుల మీద కేసులు నమోదౌతున్నాయి. సిట్ విచారణ కొనసాగుతుంది. వంశీ బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తూ సిట్ అధికారుల ముందు తమ గోడు వెళ్లబోసుకుని కేసులు పెడుతున్నారు. అంతకు ముందు నమోదైన కేసుల సంగతి పక్కన పెడితే? అరెస్ట్ అయ్యాక కూడా వంశీపై వరసగా నమోదవుతున్న కేసులతో.. ఆయన ఇప్పట్లో జైలు నుంచి బయటకు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు.తాజాగా.. సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ లోని రాయదుర్గం మైహోం భూజా అపార్ట్ మెంట్స్ లో ఉంటున్న పోసానిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైసీపీ హయాంలో ఇష్టానుసారం నోరు పారేసుకున్న పోసాని కృష్ణమురళీ .. రెండు నెలల క్రితం మీడియా సమావేశం పెట్టి తనకు జ్ఞానోదయం అయ్యిందనీ, ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే అరెస్ట సమయంలో పోసాని పెద్ద మెలో డ్రామానే నడిపారంట. పోలీసులతో వాగ్వివాదానికి దిగి, బనీన్, నిక్కర్ మీదనే హడావుడి చేశాడు. డ్రెస్ వేసుకుని రావాలని చెప్పినా వినకుండా ఆయన ఓవరాక్షన్ చేస్తుండటంతో.. అతి కష్టంమీద పోలీసులు పోసానిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.పోసాని కృష్ణమురళి.. ఆ వ్యక్తి పేరు, భాష గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన నోరు తెరిస్తే బూతు పురాణం వల్లె వేశారు. పేరుకు ఆయనో సినిమా రచయిత, దర్శకుడు, నటుడు? ఆయన సినిమాల్లో నీతులు చెబుతుంటారు. కానీ మైకు దొరికితే చాలు పచ్చిబూతులతో చెలరేగిపోతారు. ముఖ్యంగా వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ప్రాపకం కోసం ఆయన ప్రెస్‌మీట్లు పెట్టి వాడిన బూతు డైలాగులు ఇప్పటికీ అందరి చెవుల్లో రీసౌండ్ ఇస్తూనే ఉంటాయి. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు, లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, వారి కుటుంబసభ్యులపై పచ్చి బూతులతో చెలరేగిపోయేవారు.వారిని ఎంతగా తిడితే జగన్ దగ్గర అన్ని మార్కులు పడతాయన్న ఉద్దేశంతో నోటికి అడ్డూ అదుపూ లేకుండా విరుచుకుపడ్డారు. పోసాని తిట్ల దండకంలో రాయడానికి వీల్లేని, అత్యంత అభ్యంతకరమైన బూతులు వినిపించేవి. మీడియా ముందు మాట్లాడుతున్నాన్న సోయ లేకుండా తనదైన హావభావాలతో తెగ చెలరేగిపోయారాయన. పోసాని ప్రెస్‌మీట్ టీవీల్లో వస్తోందంటే చిన్న పిల్లలు, ఆడపిల్లలున్న ఇళ్లలో వెంటనే ఛానల్ మార్చేయడమో, టీవీ కట్టేయడమో చేసేవారంటే ఆయన ఎంత నీచంగా మాట్లాడేవారో అర్థమవుతుంది.ఆ ఎఫెక్ట్ తోనే పోసానిపై గతంలో కేసులు నమోదయ్యాయి. అయితే అధికారం వైసీపీదే కావడంతో చర్యలు లేకుండా పోయాయి. వైసీపీ ప్రభుత్వంలో ఏపీఎఫ్‌టీవీడీసీ చైర్మన్‌గా పోసాని కృష్ణ మురళి పనిచేశారు. ఆ సమయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌తోపాటు నారా లోకేశ్ ను అసభ్యకరంగా దూషించారు. దాంతో ఏపీలోని పలు స్టేషన్‌లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఆయన పలు సందర్భాల్లో అభ్యంతరకర భాషతో కూటమి నేతలను దూషించారు. ఇటీవల కాలంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. దాంతో ఆయనపై బాపట్ల, అనంతపురం, పల్నాడు జిల్లా నరసరావుపేట, చిత్తూరు జిల్లా యాదమరి, తిరుపతి జిల్లా పుత్తూరులో పోలీసులకు ఫిర్యాదులు అందాయి.మొత్తంగా ఏపీ వ్యాప్తంగా పలు అంశాలపై పోసానిపై 11 కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉంటే.. రెండు నెలల క్రితం పోసాని మీడియా సమావేశం పెట్టి తనకు జ్ఞానోదయం అయ్యిందనీ, ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. దీంతో కూటమి ప్రభుత్వం తనను వదిలేస్తుందని పోసాని భావించినట్లున్నారు. కానీ, బండబూతులు తిట్టి రాజకీయాలు వదిలేశానంటే కుదరదని పోలీసులు అరెస్ట్ చేసి ఆయనకు క్లారిటీ ఇచ్చారు.మండలిలో లోకేశ్ స్ట్రాంగ్ వార్నింగ్ తరువాత చాలా మంది వైసీపీ నేతలు రహస్య ప్రాంతాలకు వెళ్లి తలదాచుకుంటున్నారని ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వంశీ అరెస్టు తరువాత ఎవర్ని అరెస్టు చేస్తారోనని వైసీపీ నేతలు భయంతో వణికిపోతున్నారు. అయితే ముందుగా పోసాని వంతు వచ్చింది. పోసానిని అరెస్టు చేసిన తరువాత నెక్స్ట్ ఎవరు..? అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. .అయితే, ఈసారి పక్కాగా కొడాలి నాని అరెస్టు ఉంటుందని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొడాలి నానిపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గతంలో ఆయనపై కేసులు, ప్రస్తుతం పలు స్టేషన్‌లలో ఆయనపై నమోదైన కేసుల వివరాలను సేకరిస్తున్నారట.అరెస్ట్ భయంతోనే కొడాలి నాని హైదరాబాద్‌తోపాటు బెంగళూరు వంటి నగరాల్లోనే ఎక్కువగా ఉంటున్నారని టాక్ నడుస్తోంది. ఇటీవల వైసీపీ అధ్యక్షుడు జగన్.. వంశీని పరామర్శించేందుకు విజయవాడ జైలుకు వెళ్లారు. ఆ సమయంలో జగన్ వెంట కొడాలి నాని ఉన్నాడు. మరుసటి రోజు గుంటూరు మిర్చి యార్డుకు జగన్ వెళ్లిన సమయంలోనూ కొడాలి నాని ఉన్నాడు. ఆ వెంటనే కొడాలి నాని తన అనుచరులకు కూడా చెప్పకుండా రహస్య ప్రాంతానికి వెళ్లిపోయారంటున్నారుమొత్తమ్మీద పోసాని కృష్ణమురళి అరెస్టుతో జగన్ మళ్లీ బెంగళూరు నుంచి ఏపీకి రావాల్సిన పరిస్థితి తలెత్తిందన్న సెటైర్లు వినిపిస్తున్నాయి. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేసినప్పుడు జగన్ బెంగళూరు ప్యాలెస్‌లోనే ఉన్నారు. అప్పట్లో జగన్ బెంగళూరు నుంచి నేరుగా నెల్లూరు జైలుకు వెళ్లి పిన్నెల్లిని పరామర్శించరు. ఇటీవలే విజయవాడ జైలుకెళ్లి వల్లభనేని వంశీతో జగన్ ములాఖత్ అయ్యాడు. ప్రస్తుతం పోసాని మురళీ కృష్ణ వంతు వచ్చింది . రాజకీయాలు వదిలేసానంటున్న పోసానిపై అమితమైన ప్రేమ కురిపిస్తున్న జగన్ మళ్లీ బెంగళూరు నుంచి మళ్లీ పరామర్శకు వస్తారంటున్నారు. అదే జరిగితే మున్ముందు జగన్ మరిన్ని జైలు యాత్రలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని వైసీపీ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

# కొడుకు కోసం ధర్మాన పాట్లు

శ్రీకాకుళం, మార్చి 7,రానన్నారు.. రాలేనన్నారు.. వచ్చే పరిస్థితి లేదన్నారు.. కట్ చేస్తే సడెన్ ఎంట్రీతో రయ్‌న దూసుకొచ్చారు. మాజీ మంత్రి ధర్మాన తీరు.. ఇప్పుడు సిక్కోలు రాజకీయాల్లో సెగలు పుట్టిస్తోంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత సైలెంట్ అయిపోయిన ధర్మాన.. 9నెలలుగా అజ్ఞాతంలోనే ఉండిపోయారు. ఇక ఆయన పని అయిపోయిందని అంతా అనుకుంటున్న టైమ్‌లో.. గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. అసలు ఎందుకు సైలెంట్ అయ్యారు.. ఇప్పుడు మళ్లీ ఎందుకు యాక్టివ్ అయ్యారు.. ధర్మాన ప్రసాదరావు.. ఏపీ రాజకీయాల్లో పరిచయం అవసరం లేని పేరు. ధర్మాన అంటేనే కూల్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్. ప్రత్యర్థులు మాటల తూటాలు సంధించినా.. విమర్శలు ఎక్కు పెట్టినా.. తన మార్క్ వాక్ చాతుర్యంతో సుతిమెత్తగా తిప్పికొడుతుంటారు. పాలిటిక్స్‌లో తనకంటూ ప్రత్యేక ముద్ర క్రియేట్ చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ రాజకీయాలను శాసించిన ఆయన.. ఆ తర్వాత పరిణామాలతో వైసీపీలో చేరారు.వైసీపీలోనూ కీలకంగా వ్యవహరించారు. జగన్ హయాంలో కీలకమైన రెవెన్యూ శాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఐతే గత ఎన్నికల్లో ధర్మానకు ఘోర పరాభవం ఎదురైంది. ఎలక్షన్స్‌లో ఓటమి తర్వాత.. ఆయన కనిపించకుండా పోయారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. దీంతో ధర్మాన చుట్టూ రకరకాల ప్రచారం వినిపించింది. కట్ చేస్తే ఇప్పుడు సడెన్‌గా ప్రత్యక్షం అయ్యారు. ఇదే ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతోంది.పార్టీ కేడర్‌కే కాదు.. పార్టీ అధినేతకు కూడా ధర్మాన ఇన్ని రోజులు అందుబాటులో లేకుండా పోయారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్‌ను ఒక్కసారి కూడా కలిసింది లేదు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నేతలతో జగన్ నిర్వహించిన మీటింగ్ కూడా ధర్మాన డుమ్మా కొట్టారు. దీంతో ఆయన పార్టీ మారబోతున్నారంటూ ప్రచారం జరిగింది.ఐతే పార్టీ మారడం కాదు.. రాజకీయాలకు ధర్మాన గుడ్‌బై చెప్పేశారంటూ గాసిప్ వినిపించింది. దీంతో వైసీపీ అలర్ట్ అయింది. కీలకనేతలంతా వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు కూడా ! ఐతే తాను మరో రెండేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండాలని డిసైడ్ అయినట్లు.. పార్టీ వర్గాలకు చెప్పుకుంటూ వచ్చారు ధర్మాన. దీంతో శ్రీకాకుళం నియోజకవర్గ బాధ్యతను మరొకరికి అప్పగించాలని వైసీపీ ప్రయత్నించింది. నిజానికి నూతన ఇంచార్జిని నియమించాలన్న ప్రతిపాదన తీసుకువచ్చిందే ధర్మాన అనే ప్రచారం జరిగింది.ఆరోగ్య కారణాలతో రెండేళ్ల పాటు.. యాక్టివ్ పాలిటిక్స్‌లో కనిపించనని చెప్పిన ధర్మాన.. సడెన్‌గా పొలిటికల్ స్క్రీన్ మీద ప్రత్యక్షం అయ్యారు. ఇది సిక్కోలు జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చకు కారణం అవుతోంది. మాజీ ఎంపీ పాలవలస రాజశేఖరం చనిపోగా.. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వైసిపి అధినేత జగన్ పాలకొండ వెళ్లారు.ఆ సమయంలో.. వంద కార్లతో వెళ్లి మరీ జగన్‌కు స్వాగతం పలికారు ధర్మాన. ఆయన తీరుపై ఇప్పుడు రకరకాలు అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఇన్నాళ్లు జగన్ నిర్వహించిన కీలక సమావేశాలకు కూడా దూరంగా ఉన్న ధర్మాన.. ఇలా సడెన్ ఎంట్రీ ఇవ్వడంపై పార్టీ నేతలకే కాదు, అధిష్టానానికి కూడా షాకింగ్ ఫ్యాక్టర్‌గా మారిందట. ఐతే ధర్మాన రాజకీయం తెలిసిన వాళ్లు మాత్రం.. దీనివెనక పక్కా స్ట్రాటజీ ఉందంటూ ప్రచారం మొదలుపెట్టారు.పార్టీలో సైలెంట్‌గా ఉంటే.. నియోజకవర్గ బాధ్యతలను వేరొకరికి అప్పగించే అవకాశం ఉంటుందని.. అదే జరిగితే నియోజకవర్గంపై పట్టు కోల్పోయే ప్రమాదం ఉంటుందని.. దీంతో తానే యాక్టివ్ అయ్యారన్నది మరికొందరి వాదన. వయసురీత్యా తను పోటీలో ఉన్నా లేకపోయినా.. వచ్చే ఎన్నికల్లో తన కుమారుడికి అవకాశం ఉంటుందని.. ఆ ఆలోచనతోనే అజ్ఞాతం వీడారంటూ ప్రచారం జరుగుతోంది.రానని చెప్పి వచ్చారంటే.. వస్తూ వస్తూ హడావుడి క్రియేట్ చేశారంటే.. ధర్మాన సడెన్ ఎంట్రీ వెనక భారీ వ్యూహమే ఉందనే గుసగుసలు వినిపిస్తు?ననాయ్. ఆయన స్ట్రాటజీ ఎలా ఉన్నా.. ధర్మాన ఎంట్రీ మాత్రం సిక్కోలు వైసీపీ కేడర్‌కు కొత్త ఊపిరి పోసిందనే ప్రచారం జరుగుతోంది.

## మామునూరు ఎయిర్ పోర్ట్.. ప్రభుత్వానికి టెన్షన్..

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధిమార్చి 7,** మామునూరు ఎయిర్ పోర్ట్ చరిత్ర ఇప్పటిది కాదు. భారత స్వాతంత్ర్యానికి పూర్వమే అంటే నిజాం రాజుల పాలనలో 1930లో దీన్ని నిర్మించారు. చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ దీన్ని జాతికి అంకితం చేశారు. ఇది షోలాపూర్ లో వ్యాపార అభివృద్ధికి, సిర్పూర్ కాగజ్ నగర్ లో కాగితపు పరిశ్రమ సౌకర్యార్థం వరంగల్ లో అజాంజాహి మిల్స్ సేవల కోసం ఈ ఎయిర్ పోర్ట్ ఉపయోగపడేది.స్వాతంత్ర్యం తర్వాత పలువురు ప్రధాన మంత్రులు, రాష్ట్ర మంత్రులు ఈ ఎయిర్ పోర్ట్ కు వచ్చారు. ఇండో చైనా యుద్ధ సమయంలో ఢిల్లీ ఎయిర్ పోర్టును శత్రువులు లక్ష్యంగా చేసుకున్నప్పుడు ప్రయాణికులకు మామునూరు ఎయిర్ పోర్ట్ సేవలు అందించింది. 1875 ఎకరాల స్థలంలో 6.6 కిలోమీటర్ల రన్ వే, పైలెట్ సిబ్బంది గృహాలు, పైలట్ శిక్షణా కేంద్రం, ఒకటికన్నా ఎక్కువ టెర్మినల్లతో దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయంగా ఉండేది. కాలక్రమేణ ప్రభుత్వాల నిర్లక్ష్యం, అప్పటి ప్రజాప్రతినిధుల పట్టింపు లేనితనంతో దీన్ని 1981లో మూసివేశారు.తాజాగా రేవంత్ సర్కార్ అధికారంలోకి రాగానే ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష మళ్లీ తెరపైకి వచ్చింది. జీఎంఆర్ అభ్యంతరాలను పరిశీలించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. ఆ సంస్థను చివరికి ఒప్పించాయి. ఎయిర్ పోర్ట్ అథారిటీ కూడా సమ్మతించడంతో మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎయిర్ పోర్టుకు మోక్షం కలిగినప్పటికీ.. భూసేకరణ అంశం మాత్రం తెలంగాణ సర్కార్ కు సవాల్ గా మారింది. ఒకప్పుడు వరంగల్ నగరానికి శివారు ప్రాంతంగా ఉన్న మామునూరు ఎయిర్ పోర్ట్ పరిసరాల్లో ప్రస్తుతం బహుల అంతస్తుల నిర్మాణాలు, లేఔట్లు వెలిశాయి.రైతుల నుంచి సర్కార్ భూములను సేకరించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గ్రామ సభలు నిర్వహించారు. మంత్రి కొండా సురేఖతో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గ్రామ సభల్లో పాల్గొన్నారు. భూమికి బదులు భూమి, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని, ఎవరినీ రోడ్డున పడనివ్వబోమని నిర్వాసితులకు మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. దీంతో మంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాకే భూసేకరణ చేయాలని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో సమస్య జఠిలమైంది.

## కాల్ సెంటర్ స్కామ్ గుట్టు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిమార్చి 7,** హైదరాబాద్ లో ఘరానా మోసం వెలుగు చూసింది. దిమ్మతిరిగిపోయే కాల్ సెంటర్ స్కామ్ గుట్టు రట్టైంది. నకిలీ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి విదేశీయులను మోసం చేస్తున్న ముఠాని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు. గుజరాత్ కి చెందిన మనస్విని సహా 63 మందిని అరెస్ట్ చేశారు.హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో ఎక్సిటో సొల్యూషన్స్ పేరిట మనస్విని కాల్ సెంటర్ ఏర్పాటు చేసింది. కైవాన్ పటేల్, ప్రతీక్, రాహుల్ తో కలిసి ఈ కాల్ సెంటర్ ను నిర్వహిస్తోంది. పలువురు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వ్యక్తులని టెలీ కాలర్స్ గా నియమించుకుంది. అమెరికన్లే ప్రధాన లక్ష్యంగా నిందితులు మోసాలకు పాల్పడుతున్నారు.హ్యాక్ అయిన బ్యాంక్ ఖాతాలు సరి చేస్తామంటూ బాధితులకు ఫోన్ చేసి మోసాలకు పాల్పడుతున్నారు. బ్యాంకు ఖాతాలు, డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు సేకరించి నగదు కాజేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 63 ల్యాప్ ట్యాప్ లు, 52 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు..”పే పాల్ నకిలీ కాల్ సెంటర్ కేసులో 63 మందిని అరెస్ట్ చేశాం. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 50 మందితో పాటు 11 మంది హైదరాబాదీలను అదుపులోకి తీసుకున్నాం. 63 మందిని కోర్టులో హాజరుపరిచాం. వారికి రిమాండ్ విధించింది కోర్ట్. ఇంగ్లీష్ భాషపై పట్టు ఉన్నందునే కాల్ సెంటర్‌లో ఉద్యోగం ఇచ్చారు. జాదు రూపేష్‌తో కలిసి కాల్ సెంటర్ ఏర్పాటు చేసింది మనస్విని.డబ్బు కోసం కాల్ సెంటర్‌లో అమ్మాయిలతో బిజినెస్ చేస్తోంది. పే పాల్ పేరుతో అమెరికన్లకు నకిలీ ఈమెయిల్స్ పంపుతారు. ఈ మెయిల్స్‌కు రెస్పాండ్ అయిన అమెరికన్ల నుంచి డబ్బులు వసూలు చేస్తారు. ఇప్పటి వరకు వందల కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు గుర్తించాం. కొట్టేసిన డబ్బంతా క్రిప్టో కరెన్సీలో మార్చింది ముఠా.పే పాల్‌లో నకిలీ కాల్ సెంటర్ లో పని చేస్తున్న ఉద్యోగులను నిర్బంధంలో పెట్టింది మనస్విని. పీజీ హాస్టల్‌లో ఉద్యోగులను పెట్టి ప్రతిరోజు రాత్రి కాల్ సెంటర్‌కు తరలిస్తోంది. 8 గంటలపాటు బలవంతంగా పని చేయించి తర్వాత హాస్టల్‌కు పంపుతుంది మనస్విని” అని పోలీసులు వెల్లడించారు.

# రాజాం లో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు

శ్రీకాకుళం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో లీగల్ మెట్రాలజీ అధికారులు ఫ్రూట్స్ అమ్మకాల దుకాణాలపై తనిఖీలను నిర్వహించారు. పట్టణంలో పండ్ల దుకాణదారులపై తరచుగా వస్తున్న ఫిర్యాదులు మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారులు దామోదర్ నాయుడు, బలరాం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి కాటాలను పరిశీలించి, తూకాలు సరిగా లేని కాటాలు సిజ్ చేసి పదిమందిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు.ఇకపై తూకల్లో తేడాలు వస్తే కఠినమైన చర్యలతో ఉంటాయిని హెచ్చరించారు.

# కిడ్నాప్ కేసు సుఖాంతం

నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మూడేళ్ల బాలుడి కిడ్నాప్ కేసు సుఖాంతం అయింది. ఈ నెల 4న మధ్యాహ్నం సమయంలో బాలుడిని నకిరేకల్ మండలం, మాంద్ర కు చెందిన దుండగుడు సీతారాములు ఎత్తుకుపోయాడు. -బాధితుల ఫిర్యాదుతో 2 టౌన్ పోలీసులు విచారణ చేపట్టారు. బాధిత కుటుంబం గత మూడేళ్ళుగా ఆసుపత్రి ఆవరణలోనే నివాసనీ ఉంటుంది. అక్కడే నివాసముంటున్నా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పట్టించుకోలేదు. సిసి ఫుటేజ్ లో చూయించిన సమయానికి ఆ లొకేషన్లో కాల్ డేటా తీసారు పోలీసులు.

# ఎమ్మెల్సీ కోసం రాములమ్మ.... హస్తినకు ప్రయాణం



**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 7,** తెలంగాణ రాజకీయాలలో రాములమ్మ తెరపైకి వచ్చారు. తన త్యాగాలను గుర్తుపెట్టుకొని ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నేరుగా ఆమె అధిష్టానం వద్దకే వెళ్లింది. ఎలాగైనా తనకు న్యాయం చేయాలని రాములమ్మ విజ్ఞప్తి చేయడంతో, కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం ఇదే పొలిటికల్ టాపిక్ గా మారింది. ఇంతకు రాములమ్మ ఎవరని అనుకుంటున్నారా.. రాములమ్మ సినిమాతో ప్రజల మదిలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న నటి విజయశాంతి.సినీ రంగం నుండి రాజకీయ రంగంలోకి ప్రవేశించిన అనంతరం విజయశాంతి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. ముందుగా తల్లి తెలంగాణ పార్టీ స్థాపించి తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించారు. ఆ తర్వాత అనూహ్య రాజకీయ పరిణామాల నేపతిమాలో బిజెపి కండువా కప్పుకున్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో విజయశాంతి జాయిన్ అయ్యారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చారు విజయశాంతి. ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ నుండి బిజెపికి లో చేరారు. గత ఎన్నికల ముందు విజయశాంతి బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల సమయంలో తన వంతుగా ప్రచారాన్ని సైతం సాగించారు.ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుండి పలు విమర్శలు వచ్చాయి. ఆ సమయంలో విజయశాంతి గతంలో తాను ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎక్స్ ఖాతా ద్వారా పోస్ట్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలిపారు. అలాగే ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులపై సీఎం రేవంత్ రెడ్డి మాటకు విజయశాంతి వత్తాసు పలికారు. తెలంగాణకు కనీసం నాలుగు అవార్డులైన ఇచ్చి ఉండాల్సిందని విజయశాంతి అభిప్రాయపడ్డారు.తాజాగా తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ఈ 5 స్థానాలకు ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రణాళిక ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డాయి. బీఆర్ఎస్ కు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యకు ఒక ఎమ్మెల్సీ ఖాయమనే చెప్పవచ్చు. మిగిలిన 4 స్థానాలకు కాంగ్రెస్ నుండి అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇక్కడే విజయశాంతి అలియాస్ రాములమ్మ ఎమ్మెల్సీ సీటు నేరుగా ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ పెద్దలతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన విజయశాంతి, ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని ఢిల్లీ పెద్దలను కోరారని తెలుస్తోంది. పార్టీ కోసం తాను చేసిన త్యాగాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆమె కోరారట.అయితే అధిష్టానం మాత్రం ఇంకా అభ్యర్థులను ఖరారు చేయలేదని, ఆమె విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ మాత్రం కాంగ్రెస్ ను నమ్ముకున్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, పార్టీ కోసం కష్టపడిన వారికి సుస్థిర స్థానం ఉంటుందని హామీ ఇస్తున్నారు. మొత్తం మీద రాములమ్మ ఎమ్మెల్సీ పదవి కోసం ఏకంగా ఢిల్లీ పెద్దలను కలవడంపై ప్రస్తుతం ఇదే టాక్ ఆఫ్ ది పొలిటికల్ గా మారింది. మరి రాములమ్మ కోరిక నెరవేరుతుందా? లేదా అన్నది మున్ముందు తెలియాల్సి ఉంది.

# ఎవరు గెలిచారు... ఎవరు ఓడారు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 7,** తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై అనేక రకాల విశ్లేషణలు జరుగుతున్నాయి. తెలంగాణలో రెండు టీచర్ ఎమ్మెల్సీ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగ్గా అందులో రెండింటిలో బీజేపీ విజయం సాధించింది. అయితే ఇది తమ బలం పెరుగుతుందని బీజేపీ భావిస్తుంది. కానీ అది బలం కాదు వాపు మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ అంటోంది. ఎందుకంటే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయలేదు. సహజంగా బీఆర్ఎస్ సానుభూతి పరులు కాంగ్రెస్ కంటే బీజేపీ వైపు మొగ్గు చూపారంటున్నారు. అందుకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు సాధ్యమయిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటి కావడంతోనే ఈ ఎన్నికల్లో గెలుపు దక్కిందని గట్టిగా చెబుతున్నారు.. ముక్కోణపు పోటీ జరగలేదని, అదే జరిగి ఉంటే విజయం తమకే దక్కేదన్నది కాంగ్రెస్ నేతల అభిప్రాయం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడం అంటే నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో ఉన్నారని, రానున్న కాలం బీజేపీదేనని కమలనాథులు చెబుతున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది శాసనసభ నియోజకవర్గాలు గెలిచిన తాము పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ కు ధీటుగా స్థానాలను సాధించామని కమలనాథులు ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో అధికారం తమదేనంటూ గట్టి ధీమాగా ఉన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, అందుకే తమను గెలిపించాలని కాషాయపార్టీ నేతలు కోరుతున్నార.. మరొక వైపు కాంగ్రెస్ మాత్రం ఇందుకు భిన్నంగా

# కార్యేషు దాసి.. కరణేశు మంత్రి.. భోజ్యేసు మాత.. ఇలా సమస్తం నీవే ఓ మాతృ మూర్తి

## –నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కార్యేషు దాసి.. కరణేశు మంత్రి.. భోజ్యేసు మాత.. ఇలా సమస్తం నీవే. ఓ మాతృ మూర్తి.. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మీ కిదే మా వందనం!!"అమ్మను పూజించు.. భార్యను ప్రేమించు.. సోదరిని,కూతురుని దీవించు.. ముఖ్యంగా మహిళలను గౌరవించు" మహిళా దినోత్సవం గురించి తెలుసుకుందాం.

మార్చి 8 ఒక చారిత్రాత్మక ప్రాధాన్యత గల రోజు. పదిగంటల పనిదినాలకోసం, పురుషులతో సమానమైన వేతనాలకోసం పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక బట్టల మిల్లులో సమ్మె ప్రారంభమైంది. ఇందులో 5000 మంది పాల్గొన్నారు. ఇతర ప్రాంతాలకూ విస్తరించింది. చివరకు 1857 మార్చి 8వ తేదీన ఈ సమ్మె విజయవంతమైంది. అందుకే ఆరోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. ఇంతటి ప్రాధాన్యతల గల 8వ తేదీ ముంగిట్లో... మార్కెట్ యుగంలో మహిళ స్థితిగతులను పరిశీలిద్దాం.

అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి ఎనిమిదవ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. దేశం, జాతి, భాష, రాజ్యం, సాంస్కతిక భేదభావాలకు తావు లేకుండా మహిళలందరూ ఒకచోట చేరి ఉత్సవాన్ని ఘనంగా చేసుకుంటారు. చరిత్రను అనుసరించి సాధికారత సాధన దిశగా మహిళలు పోరాటానికి అంకురార్పణ చేశారు. ప్రాచీన గ్రీకు రాజ్యంలో లీసిస్ట్రాటా పేరు గల మహిళ ఫ్రెంచి విప్లవం ద్వారా యుద్ధానికి ముగింపు చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. పార్శీ మహిళలతో కూడిన సమూహం ఒకటి ఇదే రోజు వెర్సైల్స్‌లో ఒక ఊరేగింపును నిర్వహించింది.

యుద్ధం కారణంగా మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న అత్యాచారాలను నిరోధించాలని డిమాండ్ చేస్తూ వారు ఊరేగింపు జరిపారు. 1909 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో అమెరికాలో మహిళా దినోత్సవం జరిగింది. 1910 సంవత్సరంలో కొపెన్‌హెగన్‌లో సోషలిస్ట్ ఇంటర్నేషనల్ ద్వారా మహిళా దినోత్సవం ఆవిర్భవించింది. 1911 సంవత్సరంలో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ మరియు స్విట్జర్లాండ్ దేశాల్లో లక్షలాదిగా మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు.

మతాధికారం, ప్రభుత్వ ఉద్యోగాల్లో తగు ప్రాధాన్యత, కార్యక్షేత్రంలో వివక్ష నిర్మూలన తదితర డిమాండ్ల సాధనకు మహిళలు ఈ ర్యాలీలో పాలు పంచుకున్నారు. 1913-14 మధ్య కాలంలో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో శాంతిని స్థాపించాలని కోరుతూ ఫిబ్రవరి మాసాపు చివరి ఆదివారం నాడు రష్యా దేశపు మహిళలు మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.

ఐరోపా అంతటా యుద్ధ వ్యతిరేక ఆందోళన కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. 1917 సంవత్సరం వరకు జరిగిన ప్రపంచ యుద్ధంలో రష్యాకు చెందిన రెండు లక్షలకు పైగా సైనికులు మరణించారు.




ఆహారం మరియు శాంతిని కోరుతూ ఇదే రోజున రష్యా మహిళలు హర్తాళ్ కార్యక్రమం చేపట్టారు. తమ ఉద్యమాలు, పోరాటాలతో రష్యా మహిళలు ఓటు హక్కును సాధించుకున్నారు. మహిళలు సాధించిన విజయాలకు చిహ్నంగా సాధికారతను పొందే క్రమంలో ప్రతి యేటా మార్చి ఎనిమిదవతేదీన విశ్వవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

మహిళాసంరక్షణలోభారతీయచట్టాలు:

స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు, వారి హక్కులను పరిరక్షించేందుకు గడచిన దశాబ్ద కాలంగా భారీ సంఖ్యలో చట్టాలు రూపుదిద్దుకున్నాయి. అయితే ఈ చట్టాలు సక్రమంగా అమలుకు నోచుకుని ఉన్నట్లయితే భారత దేశంలో మహిళల పట్ల వివక్ష మరియు అత్యాచారాలు ఈ సరికే ముగిసిపోయి ఉండేవి. కానీ పురుషాధ్యికత విశృంఖలమైన పరిస్థితులు ఈ అద్భుతం ఆవిష్కరణకు అడ్డుపడ్డాయి. అయితే ప్రస్తుతం పూర్తి స్థాయిలో కాకపోయినా కొంత మేరకు ఈ చట్టాలు అమలుకు నోచుకుంటున్నాయి. భారతదేశంలో స్త్రీలను కాచుకోవడంలో చట్టాలను మించినవి మరేవీ కానరావు. భారతీయ సంవిధానంలోని ప్రతి అంశం కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ రూపుదిద్దుకుంది. ఈ విషయమై మహిళలు సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది.

సంవిధానంలోని 14వ అధ్యాయం ద్వారా సమన్యాయం, అధ్యాయం 15 (3) లో జాతి, ధర్మం, లింగం మరియు జన్మస్థానం తదితరాలను అనుసరించి భేదభావం చూపరాదు. అధ్యాయం 16 (1) ని అనుసరించి లోక సేవలో బేధభావం లేకుండా సమానత్వం, అధ్యాయం 19 (1) లో సమాన రూపంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, స్త్రీ మరియు పురుషులను ప్రాణ, దేహపరమైన స్వాధీనం చేసుకోవడంతో వంచించిరాదని అధ్యాయం 21 తెలుపుతుంది. అధ్యాయాలు 23-24 లలో శోషణకు విరుద్ధంగా సమాన రూపంలో అధికార ప్రాప్తి, అధ్యాయాలు 25-28 లలో స్త్రీపురుషులివురికి సమాన రూపంలో ధార్మిక స్వతంత్రత ప్రాప్తి, అధ్యాయాలు 29-30 ల ద్వారా విద్య మరియు సాంస్కృతిక అధికారం సంప్రాప్తించింది.

అధ్యాయం 32లో సంవిధానపు సేవలపై అధికారం, అధ్యాయం 39 (ఘ) ను అనుసరించి స్త్రీలు పురుషులు చేసే సమానమైన పనికి సమవేతనాన్ని పొందే హక్కు, అధ్యాయం 40లో పంచాయతీ రాజ్ వ్యవస్థ 73 మరియు 74 అధికరణాలను అనుసరించి ఆరక్షణ యొక్క వ్యవస్థ, అధ్యాయం 41 ద్వారా పని లేమి, వృద్ధాప్యం, అనారోగ్యం తదితర అసహాయ స్థితిలో సహాయాన్ని పొందే అధికారం, అధ్యాయం 42లో మహిళా శిశు సంక్షేమ ప్రాప్తి, అధ్యాయం 33 (క) లో పొందుపరిచిన 84వ అధికరణ ద్వారా లోక్‌సభలో మహిళలకు తగు ప్రాధాన్యత, అధ్యాయం 332 (క) లోని 84వ అధికరణాన్ని అనుసరించి రాష్ట్రాల్లోని శాసనసభల్లో మహిళలకు తగు ప్రాధాన్యత సంప్రాప్తించాయి.

చట్టం ఇలా అంటోంది:

× కార్యక్షేత్రంలో స్త్రీపురుషులకు సమానమైన వేతనాన్ని ఇవ్వాలి..× మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు మరియు స్నానాల గదులు ఏర్పాటు చేయాలి.× ఏ మహిళను కూడా దాస్యభావంతో చూడరాదు.

× బలాత్కారం నుంచి బయటపడేందుకు అవసరమైతే సదరు పురుషుని హత్య చేసే అధికారం మహిళకు ఉంది.

× వివాహితురాలైన హిందూ మహిళకు తన ధనంపై సర్వాధికారాలు ఉంటాయి. తన ధనాన్ని ఏ విధంగానైనా ఖర్చు పెట్టుకునే అధికారం ఆమెకు ఉంటుంది.

# సౌత్ లో డీలిమిటేషన్ రగడ

తమిళనాడు రాజకీయం రగిలిపోతోంది.నివురుగప్పిన నిప్పులా ఆ సెగ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది తమిళనాడులో. కాని, ఆ నిప్పును మరోసారి రగల్చడంలో సక్సెస్ అయ్యారు సీఎం స్టాలిన్. హిందీ భాషకు నియోజకవర్గాల పునర్విభజన అనే అంశాన్ని ముడిపెట్టి ఓ ఉద్యమంగా మారుస్తున్నారు. సీఎం స్టాలిన్.. ఓ పక్కా వ్యూహంతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడ ఇది. తమిళనాడులో ఎంపీ సీట్లు తగ్గిపోతున్నాయ్, అదే జరిగితే తమిళ అస్తిత్వానికే దెబ్బ అని అరవ సెంటిమెంట్‌ను గట్టిగానే జనాల్లోకి తీసుకెళ్తున్నారు... సీఎం స్టాలిన్ ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుపునివ్వగానే ప్రధాన ప్రతిక్షం అయిన అన్నా డీఎంకే కూడా కదిలి వచ్చింది. డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ఎంతటి రాజకీయ వైరం ఉంటుందో దశాబ్దాలుగా చూస్తునే ఉన్నాం. అలాంటిది.. ఒకే వేదిక మీదకు వచ్చాయ్ ఆ పార్టీలు. పైగా.. కొత్తగా పార్టీ పెట్టిన హీరో విజయ్ కూడా.. తన పార్టీ ప్రతినిధిని ఆ సమావేశానికి పంపించారు. పార్టీ పెట్టినప్పటి నుంచి సీఎం స్టాలిన్ లక్ష్యంగా, డీఎంకేను ఓడించడమే టార్గెట్‌గా విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తూనే ఉన్నారు హీరో విజయ్. స్టాలిన్‌ను విమర్శించడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదలుకోవడం లేదు. అలాంటిది.. ముఖ్యమంత్రి ఆహ్వానం పంపడం ఆలస్యం.. టీవీకే పార్టీ కూడా ఆ సమావేశానికి హాజరైంది. ఈ విషయంలో సీఎం స్టాలిన్ సాధించింది మామూలు సక్సెస్ కాదు. ఎవరూ ఊహించని విజయం. నిజానికి, ఈ విజయాన్ని స్టాలిన్ ఖాతాలో వేయడానికి కూడా లేదు. ఎందుకంటే.. తమిళ సెంటిమెంట్‌కు ఉన్న బలం అలాంటిది.ఏదైనా ఒక అంశం ఉద్యమ రూపం దాల్చితే.. దానికి మద్దతిస్తూ అన్ని పార్టీలూ కలిసి వస్తాయి. ఆమధ్య జల్లికట్టును నిషేధించాలన్నప్పుడు కూడా.. పార్టీలన్నీ తమ వైరాన్ని పక్కనపెట్టి మరీ కలిసి నడిచాయి. సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా సరే.. పార్లమెంట్ ద్వారా ఆర్డినెన్స్ తెచ్చుకునే దాకా పోరాటాలు చేశాయి అక్కడి పార్టీలు. అది కూడా.. అందరూ కలిసికట్టుగా పోరాడారు. హిందీ భాష విషయంలో తమిళులంతా ఏకతాటిపైకి వచ్చారు. ముగ్గులతో హిందీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హిందీలో రాసి ఉన్న బోర్డులను తీసేస్తున్నారు. తమిళంపై బీజేపీకి ప్రేమ ఉంటే.. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసుల నుంచి హిందీని తొలగించాలని ఛాలెంజ్ చేశారు. సో, తమిళులకు, తమిళ భాషకు, తమిళ సంస్కృతికి, తమిళనాడుకు అన్యాయం జరుగుతోందని ఏమాత్రం అనిపించినా సరే.. పెద్ద ఉద్యమాలకు సిద్ధమైపోతారు. ఇప్పుడు కూడా అలాంటి ఉద్యమమే ఊపిరిపోసుకుంటోందా అని అనిపిస్తోంది తమిళ రాజకీయాలు చూస్తే.వారం రోజుల క్రితం తమిళనాడు క్యాబినెట్ సమావేశం ముగిసిన వెంటనే.. మీడియాతో మాట్లాడారు సీఎం స్టాలిన్. ఆ ప్రెస్‌మీట్‌లో నియోజకవర్గాల పునర్విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను తగ్గించి ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే కుట్ర జరుగుతోందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఒక్క తమిళనాడులో మాత్రమే ఎక్కువ లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 39 ఎంపీ స్థానాలు 31కి తగ్గొచ్చనేది సీఎం స్టాలిన్ చెబుతున్న లెక్క. అందుకే, నాగపట్నంలో డీఎంకే నేత ఇంట పెళ్లికి వెళ్లిన స్టాలిన్.. ఆలస్యం చేయకుండా పిల్లల్ని కనండి, వాళ్లకు తమిళ పేర్లు పెట్టండి అని ఆశీర్వదించి వచ్చారు. తమిళనాడులో వందకు పైగా రాజకీయ పార్టీలు ఉంటే.. అందులో యాక్టివ్‌గా ఉన్నవి 64 పార్టీలు. అందులో 56 పార్టీలు హాజరయ్యాయి. 64కి 56 పార్టీలు హాజరయ్యాయంటే.. వాళ్ల మధ్య ఏ స్థాయిలో ఐక్యత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మక్కల్ నీదిమయం అధ్యక్షుడు కమలహాసన్ కూడా సమావేశానికి వచ్చారు.పునర్విభజనలో 8 నియోజకవర్గాలకు కోతపెట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం స్టాలిన్ మాట్లాడారు. ఇక.. హీరో విజయ్ అయితే పెద్ద స్టేట్‌మెంటే రిలీజ్ చేశారు. రాబోయే జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరీ ముఖ్యంగా.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరిగినా.. ఏమాత్రం సహించేది లేదని క్లియర్ అల్టిమేటం ఇచ్చారు. కేంద్రం మాటకు కట్టుబడి.. 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రించిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఒకవేళ కాదూకూడదని కొత్త జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం.. అన్ని పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు.అఖిలపక్ష సమావేశంలో కొన్ని కీలక తీర్మానాలు చేశారు. ఒకటి.. 1971 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలి. అలా జరిపే డీలిమిటేషన్ 30 ఏళ్ల పాటు అమల్లో ఉండాలి. రెండు.. తమిళనాడు ఎంపీలు, అఖిలపక్షంలోని పార్టీల ప్రతినిధులతో ఓ కమిటీ వేయాలి. మూడు.. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, ఆ పార్టీలతో కలిసి కేంద్రంపై పోరాటం చేయాలి. నాలుగు.. నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. ఐదు.. పునర్విభజన జరగడం లేదని ప్రధాని మోదీ నుంచే ప్రకటన వచ్చేలా పోరాడాలి. ఇవీ.. అఖిలపక్ష సమావేశంలో చేసిన తీర్మానాలు.. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించి, పార్టీల అధినేతలు, ముఖ్యనేతలతో చర్చిస్తారు. నియోజకవర్గాల పునర్విభజనతో తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని అందరితో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారు. ఇక తెలంగాణలో.. బీఆర్ఎస్ పార్టీ కేంద్రంపై పోరాడుతోంది. కానీ, ఈ విషయంలో స్టాలిన్ నాయకత్వాన్ని అంగీకరిస్తుందా అన్నదే ప్రశ్న. సీఎం రేవంత్‌రెడ్డి అధిష్టానం నిర్ణయాన్ని బట్టే నడుచుకుంటారు. కర్నాటక కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇంతే. అక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీ జేడీఎస్ కూడా ఎన్డీయే పక్షమే. సో, కర్నాటక నుంచి ఎలాంటి సపోర్ట్ వస్తుందో ఇప్పుడే చెప్పలేం. ఇకపోతే.. కేరళ. నియోజకవర్గాల పునర్విభజనతో కేరళలో ఒక్క సీటు కూడా పెరగదు అనే విశ్లేషణలు ఉన్నాయి. అంతమాత్రాన.. సీఎం స్టాలిన్ నాయకత్వంలో అక్కడి పార్టీలు నడుస్తాయా అనేది చూడాలి. ఇప్పటికే, ఎన్డీయేకి వ్యతిరేకంగా ఇండీ కూటమి ఉంది. ఇప్పుడు.. దక్షిణాదిన అలాంటి కూటమిని అంగీకరిస్తారా అనేది పెద్ద ప్రశ్న. కేంద్రమంత్రి అమిత్‌షా ఓ భరోసా కూడా ఇచ్చారు. సీఎం స్టాలిన్ చెబుతున్నట్టు తమిళనాడులో ఒక్క ఎంపీ సీటు కూడా తగ్గబోదని హామీ ఇచ్చారు. అయినా సరే.. సీట్లు తగ్గుతున్నాయంటూ అఖిలపక్షం పెట్టారు సీఎం లెక్కన యూపీ అండ్ బిహార్ రాష్ట్రాల్లోనే 222 సీట్లు ఉంటే.. దక్షిణాదిలో ఉండే అన్ని ఐదు రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లే ఉంటాయనేది ఓ లెక్క. రేప్పొద్దున సరిగ్గా ఇదే జరగబోతోందంటున్నారు సీఎం స్టాలిన్. ఈ ప్రాతిపదకనే తమిళనాడులో 8 ఎంపీ సీట్లు తగ్గుతాయంటున్నారు. అయితే.. డీలిమిటేషన్‌కు మరో ప్రతిపాదన కూడా ఉంది. మొత్తం లోక్‌సభ సీట్లను 888కి పెంచుతారనేది బయట వినిపిస్తున్న టాక్. దాని ప్రకారం.. తాజాగా లెక్కించే జనాభాను 888తో భాగించి, అలా వచ్చిన సంఖ్యను ఒక లోక్‌సభ స్థానానికి కావాల్సిన సగటు జనాభాగా లెక్కిస్తారు. ఆ సంఖ్యతో ఒక రాష్ట్ర మొత్తం జనాభాను భాగించి లోక్‌సభ స్థానాల సంఖ్యను నిర్ధారిస్తారు. సో, ఈ ప్రాతిపదికన ఎంపీ సీట్లు పెరగొచ్చు, లేదా తగ్గొచ్చు. బీజేపీ వాదన కూడా ఇదే. తాజా జనాభా లెక్కల ప్రకారం.. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరుగుతాయని అంటున్నారు.బీజేపీ వర్షన్ ప్రకారం.. సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కాని, ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే.. ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలాచాలా తక్కువ. ఓవరాల్‌గా.. డీలిమిటేషన్‌పై దక్షిణాదిన పెద్ద చర్చే జరుగుతోంది. కాకపోతే.. ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా దీనిపై సీరియస్‌గా పోరాడాలని అనుకోవడం లేదు. కారణం.. చాలా సింపుల్. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ఎన్నికలకు ఒక అంశం కావాలి. అందుకే, హిందీని, డీలిమిటేషన్‌ను ఎన్నికల అస్త్రంగా తీసుకుందని మిగిలిన రాష్ట్రాలు, పార్టీలు భావించి ఉండొచ్చు. బహుశా.. తమ పార్టీని ఓడించడానికి మిగిలిన పార్టీలకు బీజేపీ బ్యాక్‌ఎండ్ సపోర్ట్ చేస్తోందనే అంచనాలో ఉందేమో.. హిందీ, డీలిమిటేషన్ ఇష్యూలపై చాలా సీరియస్‌గా వెళ్తోంది డీఎంకే. అటు.. తమిళనాట ఎన్నికలు బీజేపీకి కూడా ముఖ్యమే కాబట్టి.. సెంటిమెంట్‌కు భంగం కలగకుండా ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

# జానారెడ్డికి కీలక పదవి..



**నల్గోండప్రజాబలం ప్రతినిధి మార్చి 7,** పెద్దలు జానారెడ్డికి.. ప్రభుత్వంలో పెద్ద పదవి దక్కబోతుందా అంటే.. అవుననే సమాధానమే అన్నిచోట్లా వస్తోంది. దీనికి జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ కావడమే కారణంగా చూపిస్తున్నాయ్ గాంధీభవన్ వర్గాలు. కేబినెట్‌లోని కొందరు తన మాట వినడం లేదని.. సహకారం లేదని.. బహిరంగంగానే కామెంట్ చేసిన రేవంత్.. పార్టీలో, ప్రభుత్వంలో తనకో పెద్ద దిక్కు కావాలని అనుకుంటున్నారా.. అందుకే పెద్దలు జానారెడ్డిని వ్యూహాత్మకంగా తెరపైకి తెస్తున్నారా? ఇదే నిజమైతే ఒకే కుటుంబానికి మూడు పదవులు అంటే.. కొత్త సమస్యలు తప్పవా.. ఇప్పుడిదే కాంగ్రెస్ నేతల్లో కాకరేపుతోంది..రేవంత్ ఢిల్లీ టూర్‌కు రెడీ అవుతున్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు కీలక పదవులకు సంబంధించి.. హైకమాండ్‌తో చర్చలు జరిపే చాన్స్ ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇలాంటి పరిణామాల మధ్య సీనియర్ నేత జానారెడ్డి ఇంటికి సీఎం రేవంత్ వెళ్లడం కొత్త ప్రాధాన్యత సంతరించుకుంది. జానారెడ్డితో ఆంతరంగికంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.కేబినెట్ విస్తరణతో పాటు.. పార్టీలో కీలక పదవుల అప్పగింతల వేళ.. జానారెడ్డితో రేవంత్ భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఐతే ఇక్కడే అసలు ట్విస్ట్ కనిపిస్తోంది. సలహాల కోసమే కాదు.. సర్‌ప్రైజ్ ప్లాన్ చేసి మరీ జానారెడ్డి ఇంటికి రేవంత్ వెళ్లారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఈ ప్రచారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తోంది.ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా జానారెడ్డిని నియమించాలని రేవంత్ నిర్ణయించారని.. దీని గురించి ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయ్. ఐతే త్వరలో దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశం ఉందనే ప్రచారం కూడా నడుస్తోంది. ఇదంతా ఎలా ఉన్నా.. ప్రభుత్వంతో జానారెడ్డిని భాగం చేయడం వెనక రేవంత్ భారీ స్కెచ్ సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతోంది.పార్టీ మాత్రమే కాదు.. ప్రభుత్వంలోని కొందరు మంత్రుల నుంచే తనకు సహకారం లభించడం లేదని.. ఈ మధ్య పీసీసీ సర్వసభ్య సమావేశంలో రేవంత్ బహిరంగంగానే కామెంట్లు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ మీద, ప్రభుత్వం మీద పట్టు నిలుపుకోవాలంటే.. ఓ పెద్ద సపోర్టు కావాలి.. ఓ పెద్దమనిషి అండ కావాలి. అందుకే పెద్దలు జానారెడ్డికి పెద్దపదవి కట్టబెట్టేందుకు రేవంత్ రెడీ అయ్యారనే చర్చ నడుస్తోంది.జానారెడ్డిలాంటి పెద్దలు తనతో ఉంటే, తన పక్కన ఉంటే.. మరింత బలం లభించే అవకాశాలు ఉన్నాయన్నది రేవంత్ ప్లాన్ అనేది మరికొందరి అభిప్రాయం. నిజానికి పార్టీలో మిగతా సీనియర్లతో పలు సందర్భాల్లో రేవంత్‌కు గ్యాప్ ఏర్పడ్డా .. జానారెడ్డితో మాత్రం మొదటి నుంచి బంధం బలంగానే ఉంది. పీసీసీ చీఫ్‌గా రేవంత్ నియామకంలోనూ జానారెడ్డి పాత్ర కీలకం అనే చర్చ కూడా జరిగింది.రేవంత్‌కు పదవి ఇప్పించేందుకు అధిష్టానంతో జానారెడ్డి స్వయంగా మాట్లాడారనే టాక్ కూడా అప్పట్లో విన్పించింది. ! ఐతే ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పరిస్థితుల మధ్య.. పెద్దలు జానారెడ్డి సపోర్టు రేవంత్‌కు చాలా అవసరం అనడంలో ఎలాంటి అనుమానం లేదు. అందుకే ఆయనను ప్రభుత్వంలో చేర్చి.. తన బలం పెంచుకోవాలన్నది రేవంత్ వ్యూహమనే టాక్ కూడా అప్పుడే మొదలైంది.పెద్దలు జానారెడ్డికి.. పెద్ద పదవి సంగతి ఎలా ఉన్నా.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పెట్టుకున్న నిబంధనల సంగతి ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయ్. ఒక కుటుంబానికి ఒకే పదవి అనే నిబంధన పెట్టుకున్నారు. ఐతే ఇప్పుడు జానారెడ్డికి ప్రభుత్వంలో పదవి అప్పగిస్తే.. ఆయన కుటుంబంలో ముగ్గరికి అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. ఇప్పటికే ఆయన కుమారుల్లో ఒకరు ఎమ్మెల్యేగా ఉండగా.. మరొకరు ఎంపీగా కొనసాగుతున్నారు.జానారెడ్డికి పదవి అప్పగించాలని సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నా.. పార్టీపరంగా ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయనే చర్చ కూడా జరుగుతోంది. ఐతే ఒక కుటుంబానికి ఒకే నిబంధన అనే నిబంధన పెట్టుకున్నా.. తెలంగాణలో అది పెద్దగా వర్కౌట్ కాలేదు. వివేక్ వెంకటస్వామి కుటుంబం నుండి ఇప్పటికే మూడు పదవులు ఉండగా?వివేక్ కేబినెట్ రేసులోనూ ఉన్నారనే టాక్ ఉంది. ఇక ఉత్తమ్ కుటుంబానికి రెండు.. కోమటిరెడ్డి ఫ్యామిలీకి రెండు.. కేకే కుటుంబం నుంచి ఇద్దరు పదవుల్లో ఉన్నారు. మరి ఇప్పుడు జానారెడ్డికి లైన్ క్లియర్ అవుతుందా.. ఆయన విషయంలో రేవంత్ ప్లాన్ వర్కౌట్ అవుతుందా?బెడిసి కొడుతుందా

## రణస్థలం మండలం పైడి భీమవరం జాతీయ రహదారిపై రోడ్డుప్రమాదం

శ్రీకాకుళం పైడి భీమవరం లో ఓ పరిశ్రమలో విధులకు ఆరుగురు యువకులు రాత్రి డ్యూటీ కి వెళ్లే క్రమం లో రోడ్డు దాటుతున్న సమయం లో శ్రీకాకుళం వైపు నుండి అతివేగంగా వస్తున్న కారు ఢీ కొనడంతో ఓ యువకుడు అక్కడక్కడే మృతి చెందాడు.

మిగిలిన ఐదుగురు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మృతిచెందిన యువకుడు విజయనగరం జిల్లా నెల్లిమర్ల తమ్మాయి పురం కి చెందిన అప్పలనాయుడు గా గుర్తించారు. ఇదంతా అక్కడున్న సీసీ కెమేరా లో రికార్డు అయ్యింది . కారు డ్రైవర్ కారు ఆపకుండా పరారైయ్యాడు.

## ట్రాక్టర్ బీభత్సం..ఇద్దరికి తీవ్ర గాయాలు

హుజూరాబాద్ నవభారతి స్కూల్ ఎదురుగా ఒక ట్రాక్టర్ స్కూల్ బస్సును ఢీ కొని స్కూల్ ప్రహరీ గోడను, బైక్ ను ఢీ కొంది. స్కూల్ బస్సులో వున్నల 30 మంది విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. బైక్ పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయా. వారిని హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న కమలదళం

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 7,** తెలంగాణలో బీజేపీ స్పీడ్ పెంచబోతోంది. మూడు ఎమ్మెల్సీల్లో రెండింటిలో విజయం సాధించి మూడో స్థానంపై కూడా ప్రభావం చూపింది. ఇదే జోష్ కంటిన్యూ చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికారంలోకి రావాలని స్కెచ్ వేస్తోంది. అందులో భాగంగానే కొత్త నినాదాన్ని అందుకుంది. ఆ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నినదిస్తూ వచ్చిన బీజేపీ ఇప్పుడు ప్లాన్ బీని అమలు చేస్తోంది. సేవ్ తెలంగాణ – సపోర్ట్ బీజేపీ నినాదంతో ప్రజల ముందుకు వెళ్లేందుకు రంగం సిద్ధం చేస్తోంది. పదేళ్ల నుంచి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న సహాయం ప్రజలకు వివరించనున్నారు. ఇకపై వచ్చే ఎన్నికల అన్నింటిలో కూడా సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డి పోరాటం చేయడానికి రెడీ అయింది. అధికార పార్టీని కాదని ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం అంటే చిన్న విషయం కాదని బీజేపీ భావన. అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆ దిశగానే పార్టీ కార్యచరణ ఉండాలని బీజేపీ అధినాయకత్వం ఆలోచన. ఇప్పటి వరకు రాష్ట్ర అధ్యక్షుడిని నియమించలేదు. ప్రస్తుతానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇప్పుడు బీజేపీ భావజాలన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే వ్యక్తికి ఆ పగ్గాలు అప్పగించాలని కూడా చూస్తోంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, ఇక్కడ ప్రజలకు వ్యతిరేకంగా కాంగ్రెస, బీఆర్ఎస్ తీసుకుంటున్న నిర్ణయాలపై పోరాటం ఉద్ధృతం చేయబోతున్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై క్షేత్రస్థాయి నుంచే పోరాటం చేయాలని డిసైడ్ అయ్యారు. ఇదే విషయాన్ని గురువారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ కిషన్ రెడ్డి చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు చూపిన ఆదరణకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల విజయాన్ని తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తున్నట్టు చెప్పిన ఆయన... బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పదేళ్లుగా జరుగుతున్న పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉంటున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పాలకులే మారుతున్నారు తప్ప పాలన తీరు మారడం లేదని ఆయన విమర్శించారు. అందుకే ప్రజలకు కొత్త మార్గం చూపేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని అందుకే తమ పార్టీని కూడా ప్రజల్లోకి మరింత స్పీడ్‌గా తీసుకెళ్తామన్నారు. ముందుగా సంస్థాగతంగా పార్టీ పదవులు భర్తీ వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నామని వివరించారు. ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లలే నేతలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసినా తమను ఓడించలేకపోయారని గుర్తు చేశారు కిషన్ రెడ్డి. ఇది తమ బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఇకపై అసెంబ్లీలో, బయట ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వదిలి పెట్టబోమని వార్నింగ్ ఇచ్చారు. పసలేని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలను ప్రజలు తిప్పికొట్టారని కిషన్ రెడ్డి అన్నారు. అందుకే ఇలాంటి ఆరోపణలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని సూచించారు. అయినా మారకుండా అదే రిపీట్ చేస్తే ఇలాంటి ఫలితాలే పునరావృతమవుతాయని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల మనసులు గెలుచుకునేందుకు బీజేపీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఎలా ఉంటుందో గురువారం ప్రెస్‌మీట్‌లో కిషన్ రెడ్డి చెప్పకనే చెప్పారు. త్వరలోనే అన్ని పదవులు భర్తీ చేసి రాష్ట్ర కేడర్‌లో నయా జోష్ నింపుతారమన్నారు. ఇకపై నేతలంతా ప్రజల్లో ఉండి ప్రభుత్వాని ప్రశ్నిస్తూ వచ్చే ఎన్నికల లక్ష్యంగా పని చేయాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు.

# కాంగ్రెస్ ఓటమికి కారణం ఎవరు...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 7,** రేవంత్ రెడ్డి సర్కార్ కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయంగా గట్టి ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో అధికార పార్టీని తోసిరాజని రెండింటిని బీజేపి తన్నుకుపోయింది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ఇప్పుడు రాజకీయంగా ఇరకాటంలో పడిందనే చెప్పాలి. అధికార పార్టీ హోదాలో కాంగ్రెస్ ఒక్క ఎమ్మెల్సీ స్థానం గెలవకపోవడం రేవంత్ సర్కార్ కు పెద్ద దెబ్బగా కాంగ్రెస్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్వయాన సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలోకి దిగినా అనుకున్న ఫలితాలు రాలేదు. సిట్టింగ్ స్థానం కోల్పోవడమే కాకుండా అది తమ బద్ధ శత్రువైన బీజేపీ ఖాతాలో పడటం హస్తం నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. 15 నెలల అధికారంలో తాము అన్ని హామీలు నెరవేర్చుతున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తూ వచ్చింది. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని ప్రచారం చేసినా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. బీసీ నినాదంతో కాంగ్రెస్ లబ్ధి పొందాలని ప్రయత్నం చేసినా అది బూమ్ రాంగ్ అయింది. ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిలుపుకున్న వైనానికి ఈ ఫలితాలు సాక్ష్యంగా ఉన్నాయి. ఉమ్మడి కరీంగనర్ – నిజామాబాద్– ఆదిలాబాద్– మెదక్ జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. హోరా హోరీ ఇద్దరి మధ్య విజయం దోబూచులాడినా, రెండో ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపుతో బీజేపి ముందుకు పోగా, కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా బీజేపీ బలపర్చిన కొమరయ్య గెలుపొందారు. ఇలా ఉత్తర తెలంగాణలో కీలకమైన రెండు స్థానాలను బీజేపీ గెల్చుకోవడం కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలిందని చెప్పాలి. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రెండు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇక బీఆర్ఎస్ ఈ ఎన్నికల బరి నుండి తప్పుకుంది. దీంతో రెండు జాతీయ పార్టీలు గెలుపు కోసం తీవ్రంగా పని చేశాయి. కరీంనగర్ – నిజామాబాద్– ఆదిలాబాద్ – మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 15 జిల్లాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అంటే అక్కడి పట్టభద్రుల తీర్పుగా ఈ ఎన్నికల ఫలితాన్ని చూడాల్సి ఉంది. అంతే కాకుండా ఇది నేరుగా రెండు జాతీయ పార్టీల మధ్య పోటీ. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్– బీజేపీలు పోటీ పడుతున్నాయి. తమకు బలం లేని చోట మిత్రపక్షాల కూటములతో పోటీ పడుతున్నాయి. అయితే ఇక్కడి ఎన్నికల్లో రెండు పార్టీలు నేరుగా పోటీ పడటంతో అటు కాంగ్రెస్ సర్కార్ , ఇటు బీజేపీ రెండు చాలా ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకున్నాయి. బీజేపీ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ , బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను తీసుకుని పని చేశారు. అటు సీఎం రేవంత్ రెడ్డి, పీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రులు, అధికార పార్టీఎమ్మెల్యేలు అదే రీతిలో ప్రచారం చేశారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెల్చుకోవడంతో బీజేపీలో జోష్ పెరిగింది. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ట్రాయంగిల్ పోటీని ఎదుర్కొన్న కాషాయం పార్టీ 8 అసెంబ్లీ స్థానాలను, 8 ఎంపీ స్థానాలను గెల్చుకుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీతో జరిగిన ఎమ్మెల్సీ పోరులో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను రెండు బీజేపీ ఖాతాలో పడ్డాయి. దీంతో రాష్ట్రంలోని చట్ట సభల్లో కాషాయ పార్టీకి పది మంది సంఖ్యా బలం అంటే రెండు అంకెల స్కోరు కు చేరడం విశేషం. ఓవరాల్ గా 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, మరో ఆరుగురు ఎంపీలు, ఒక రాజ్య సభ సభ్యుడు , తాజాగా ఇద్దరు ఎమ్మెల్సీల బలం బీజేపీది. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపుతో కమలం పార్టీ ఉత్తర తెలంగాణలో తన బలాన్ని సుస్థిరం చేసుకుందనే చెప్పాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు కమల నాధులు ఇప్పటి నుండే కసరత్తు ప్రారంభించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బరిలోకి దిగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ పార్టీ ఒక్క స్థానం గెలవలేకపోయింది. బీఆర్ఎస్ కు తమ విజయాలతో చెక్ పెట్టడం ద్వారా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం తామేనని బీజేపీ నేతలు చెప్పుకునే పరిస్థితి కల్పించారు. స్థానిక సంస్థల్లోను కమలంను వికసింపజేస్తే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అధికార పీఠమేనని పార్టీ నేతలు చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పటికే కేంద్రంలోని ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు వ్యూహాలు రచిస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే బీజేపీ రాష్ట్ర పార్టీకి కొత్త సారధి నియమితుడవుతాడని కమలం సీనియర్లు చెబుతున్నారు. ఈ విజయం ఇచ్చిన జోష్ తో రానున్న రోజుల్లో బీజేపీ అధికార పీఠం దక్కించుకునే దిశగా సాగుతుందని చెప్పక తప్పదు.ఆ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ కుల గణన పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడటం కూడా పార్టీకి నష్టం చేకూర్చింది. అంతే కాకుండా ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు అన్యాయం జరిగిందని ఇందుకు కాంగ్రెస్ పార్టీయే కారణమంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన కామెంట్స్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో కొంత నష్టం చేశాయని గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఉత్తర తెలంగాణలోని 19 మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రచారంలో భాగస్వామ్యులయ్యారు , కాని రిజల్ట్ భిన్నంగా రావడంతో ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో వ్యూహ, సమన్వయ లోపం జరిగిందన్న చర్చ హస్తం నేతల్లో సాగుతోంది.

# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ అనర్హత వేటు ప్రమాదం



**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి మార్చి 7,** తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష నేతలు అసెంబ్లీకి హాజరు కావడం లేదు. వారు రాకపోతే నిబంధనల ప్రకారం అనర్హతా వేటు వేస్తామని అధికార పార్టీలు హెచ్చరిస్తున్నాయి. ఈ క్రమంలో ఏపీలో ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గవర్నర్ ప్రసంగం రోజున ఒక్క రోజు వెళ్లారు. దాంతో హాజరు కావడం లేదన్న కారణంతో అనర్హతా వేటు పడకుండా జాగ్రత్తలు పడ్డారు. అయితే ఆ హాజరు చెల్లదంటున్నారు కానీ.. అది వేరే విషయం. ఒక్క రోజు జగన్ తన శపథాన్ని పక్కన పెట్టి అసెంబ్లీకి వెళ్లి వచ్చారు. ఇప్పుడు తెలంగాణ ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా ఒక్క రోజు అసెంబ్లీకి వెళ్లాలని అనుకుంటున్నారు. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశ పెట్టే రోజున ఆయన బడ్జెట్ ప్రసంగం వినేందుకు అసెంబ్లీకి హాజరవుతారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. గత ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నుంచి గెలిచినప్పటికీ.. పార్టీ ఓడిపోవడంతో అసెంబ్లీకి రావడం లేదు. ప్రతిపక్ష నేతగా కూడా ఆయనే ఎన్నికయ్యారు. అయినా కిందపడిన కారణంగా మొదట్లో అసెంబ్లీకి రాలేదు. తర్వాత బడ్జెట్ పెడుతున్న రోజున ఒక్క రోజు అసెంబ్లీకి వచ్చి బడ్జెట్ ప్రసంగం విని వెళ్లి పోయారు. మళ్లీ ఇప్పటి వరకూ అసెంబ్లీ వైపు రాలేదు. మరోసారి ఆయన బడ్జెట్ ప్రసంగాన్ని వినేందుకు అసెంబ్లీకి వస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. నిబంధనల ప్రకారం అరవై వర్కంగ్ డేస్ సభకు హాజరు కాకపోతే అనర్హతా వేటు వేయడానికి స్పీకర్ కు అధికారం ఉంటుంది. ఈ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోతే.. కేసీఆర్ పై అనర్హతా వేటు వేయడానికి అవకాశం లభిస్తుంది. ఉపఎన్నికలు వస్తాయా లేదా అన్న విషయాన్ని పక్కన పెడితే అసెంబ్లీకి హాజరు కాని కారణంగా అనర్హతా వేటు అనేది కేసీఆర్ ఇమేజ్ కు మచ్చలా ఉంటుంది. అందుకే బీఆర్ఎస్ వ్యూహకర్తలు ఒక్కరోజు అసెంబ్లీ అనే ఫార్ములాకు ఓటేసినట్లుగా చెబుతున్నారు. అయితే ఏపీలో వైసీపీ గవర్నర్ ప్రసంగం రోజు వెళ్లినట్లుగా కాకుండా.. బిజినెస్ డేలోనే అంటే.. సభా కార్యక్రమాలు అధికారికంంగా జరుగుతున్నప్పుడే హాజరు కావాలని అనుకుంటున్నారు. ఒక్క సారి హాజరైతే..మరో అరవై రోజుల వరకూ హాజరు కాకపోయినా ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉండదు. ఈ నెలలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. పూర్తి స్థాయి బడ్జెట్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. కేసీఆర్ హాజరు కాకపోయినా అసెంబ్లీకి బీఆర్ఎస్ సభ్యులంతా హాజరై.. ప్రభుత్వాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కూడా వస్తే మరింతగా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా పదే పదే కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి రావడం లేదని ప్రశ్నిస్తోంది. దీంతో కేసీఆర్ అసెంబ్లీకి హాజరవనున్నారు. ఒక్క రోజే వస్తారా లేదా.. ప్రభుత్వంపై ఎదురుదాడికి ఇదే సరైన సమయం అని కంటిన్యూ చేస్తారా అన్నది తేలాల్సి ఉంది.

# బీజేపీ గెలుపు విజయోత్సవ ర్యాలీ



**పెద్దపల్లిప్రజాబలం ప్రతినిధి** జిల్లా కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సి విజయోచ్చవ ర్యాలీ పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి కమాన్ చౌరస్తా వరకు డీజే సౌండ్, బాణాసంచా శబ్దలాతో, కార్యకర్తల నినాదలా మధ్య నాయకుల నూతన ఉత్సహంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ బిఆరెస్ కుమ్మకు రాజకీయాలకు చెరమాగితం పాడిన మేధావి వర్గం, కష్టపడ్డ కార్యకర్తలకు కృతజ్ఞతలు ధన్యవాదలు తెలియచేసారు, ఇదే స్ఫూర్తితో జిల్లా లోని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుస్తాం, స్థానిక ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల మధ్య జరిగిన చీకటి ఒప్పందం పెద్దపల్లి ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, కొప్పుల మహేష్, కూకట్ల నాగరాజు, కందుల శ్రీనివాస్, బిజెపి నాయకులు పల్లె సదానందం, కావేటి రాజగోపాల్, బెజ్జంకి దిలీప్, రాజం మహంత కృష్ణ, ప్రదీప్, చక్రధర్ రెడ్డి, పడాల శ్రీధర్, ఉప్పు కిరణ్, మౌటం నరసింగం, తుడి రవి, అక్క పెల్లి క్రాంతి, కర్ణాకర్, మొలుగూరి రాజా వీరు, సోడా బాబు, సంపత్, గుడ్ల సతీష్, పిట్ట వినయ్, మంతెన కృష్ణ, గాధసి సతీష్, వేణు, ఉమేష్, హరీష్, పోగుల రాజు, మధుకర్, శ్రీను, రాజు, శివ, వంశీ, శ్రీనివాస్, సురేందర్, సంపత్, వెంకటేష్, ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆప్కాస్ ను రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్.

పాలకొండ రాష్ట్రంలో పురపాలక సంఘాలలో ఉన్న ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

కమిటీ ఆధ్వర్యంలో మన్యం జిల్లా కలెక్టర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించింది.

అనంతరం నేతలు విలేకరులు ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఆప్కాస్ ను రద్దు చేస్తున్నప్పుడు అంతకన్నా మెరుగైన జీవన విధానాన్ని కార్మికులకు అందించాలని కోటమి ప్రభుత్వం అలా చేయకుండా కాంట్రాక్టర్ల చెప్పు చేతల్లోకి కార్మికులను నెట్టాలని చూస్తే మరో పోరాటానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

279 జీవోను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలు చేయాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గతంలో చూస్తే దానిపై పోరాడమని గుర్తు చేశారు.

జిల్లా పరిధిలో సాలూరులో నేతికి డబ్బులు లేవనే కారణంతో రెగ్యులర్గా జీతాలు చెల్లించడం లేదని ఫిబ్రవరి నెల జీతం కార్మికుల ఖాతాలకు వేయలేదని సభ్యులు నూనెలు చెప్పులు ఇవ్వాల్సి ఉన్న నిధులు లేవనే కారణంతో మంజూరు చేయడం లేదని తెలిపారు.

చనిపోయిన కుటుంబాలు ఉద్యోగాలకు సంబంధించి కౌన్సిల్ తీర్మానం అయ్యి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కార్మికుల కుటుంబాలకు పోస్టులు వేయలేదని తెలిపారు.

సాలూరు పట్టణంలో శ్యామలంబ పండుగ దృష్ట్యా కార్మికులకు సెలవులు ఇవ్వాలని జిల్లాలో పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని జీవో నెంబర్ 36 అమలు చేసి ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని డ్రైవర్ల వేతనాలు జీవో ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు మల్లేష్, సింహాచలం, రాముడు, శంకరు, మహిళా కమిటీ జిల్లా నాయకులు ఇందు నిర్మల, రవి సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు, కోశాధికారి సన్యాసిరావు, సిఐటియు నాయకులు సూరిబాబు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం కోనవానిపాలెం గ్రామంలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తుని శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న (17) సృజన, గురువారం సెకండ్ ఇయర్ ఎగ్జామ్ రాసి ఇంటికి వచ్చినప్పటి నుంచి డల్గా ఉంది. శుక్రవారం ఉదయం తండ్రి గ్రామంలో ఓ ఫంక్షన్కి వెళ్లి రాగా ఇంట్లో ఫ్యాన్కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి

### తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్



**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి,**-ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి -లక్ష్మణ్ సూచించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో ధన్వంతరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలని అన్నారు.

మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## అవధూత కాశినాయన ఆశ్రమం వద్ద ఉన్న వసతి భవనాలను తొలగిస్తున్న ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు...



బద్వేలు గత కొన్ని సంవత్సరాలుగా టైగర్ జోన్ లో కాశినాయన ఆశ్రమం మరియు ఆశ్రమ భవనాలు ఉన్నాయంటూ ఆశ్రమ నిర్వాహకులకు అధికారులు నోటీసులు అందించారు. భవనాలను కూల్చివేయొద్దు అంటూ స్వామిజీలు మరియు భక్తులు అడ్డుకున్నారు. భక్తుల ఆందోళన మధ్య కూల్చివేతలు కొనసాగాయి. ధార్మిక సంస్థలకు బోర్డు ఏర్పాటు చేస్తానని చెప్పిన మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉన్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ఈ విధంగా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తుందని అన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాయచోటి,) రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి, మార్కెట్ యార్డ్ నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ వారి అధ్వర్యంలో ఏపి మార్కెఫెడ్ జిల్లాలో కంది పండించి ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుండి ప్రభుత్వం మద్దతు ధరపై ఒక క్వింటాల్ 7,550/-రూపాయలకు కందులు కొనుగోలు చేయటుకు అనుమతించిందన్నారు. కావున జిల్లాలో కంది పండించిన రైతులందరూ 07వ తేదీ శుక్రవారం నుండి రాయచోటి,లక్కిరెడ్డిపల్లె,నిమ్మనపల్లె మరియు ములకలచెరువు కేంద్రాలలో కందుల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు రైతు సేవ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేయించుకోని కందుల కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కందులు విక్రయించుకోవచ్చునన్నారు.ఈక్రాప్ నమోదు చేసుకున్నరైతుల నుండి మాత్రమే కందులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.రైతులు కందులలో తేమశాతం 12% లోపల ఉండేలా చూడాలన్నారు. పంట నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని కంది పంట వేసిన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 9052567983ని సంప్రదించవచ్చునన్నారు.

## బీజేపీ విజయాన్ని జీర్ణచుకోలేకే కాంగ్రెస్ విమర్శలు..

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



జగిత్యాల/పెగడపెల్లి, పార్లమెంట్ ఎన్నికలు మొదలుకొని ఇప్పటివరకు దేశవ్యాప్తంగా జరిగిన ప్రతి ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగిస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ఇక అధికారం కల్ల అని తట్టుకోలేక బిజెపి పార్టీపై నాయకులపై కాంగ్రెస్ మంత్రులు నాయకులు చౌకబారు విమర్శలు చేస్తూన్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.శుక్రవారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు లోపాయికారి ఒప్పంద కుదుర్చుకున్నాయని బిఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందందాన్ని కుదుర్చుకున్నాయని కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న ఆరోపణలు చూసి తెలంగాణా ప్రజలు అసహ్యంచుకొని బీజేపీ పట్టం కట్టారని అన్నారు. బిజెపి కాంగ్రెస్ భావ సారూప్యత కలిగిన పార్టీలు కావని అలాంటప్పుడు ఎలా జతకట్టుతాయని బిఆర్ఎస్ ,కాంగ్రెస్ భావ సారూప్యత కలిగిన పార్టీలు కాబట్టి గతంలో పొత్తుపెట్టుకొని గెలిచి రాష్ట్రములో కేంద్రంలో అధికారం పంచుకున్నాయని గుర్తు చేశారు. బిఎస్పీ నుంచి పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ చివరి క్షణం వరకు కాంగ్రెస్ నుండి పోటీ చేయాలని ఆశించి బంగపడ్డారని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా డబ్బులు తరలిస్తుండగా దొరికి పోయినా విషయం తెలంగాణా మేధావులు మరచిపోలేదన్నారు. తెలంగాణా లో అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలం అయినందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతాడని ముందే తెలుసుకొని ముఖ్యమంత్రి ప్రచార సభలో నరేందర్ రెడ్డి ఓడిపోయినా కాంగ్రెస్ పార్టీకి జరిగే నష్టం ఏమిలేదని అభద్రతభావం వ్యక్తం చేసి పరోక్షంగా హరికృష్ణకు మద్దతు తెలుపగానే మరుసటి రోజునే బిఆర్ఎస్ పార్టీ ప్రసన్న హరికృష్ణ బీసీ బిడ్డ కాబట్టి బిఆర్ఎస్ మద్దతు తనకే అని ప్రకటించడం బిఆర్ఎస్ ,కాంగ్రెస్ ఒక్క తాను ముక్కలేనని మేధావులు అర్థం చేసుకొని ఉపాధ్యాయ,గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కరానికి బిజెపికి మద్దతుగా ఓటేసి గెలిపించారని అన్నారు. గత ప్రభుత్వంలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ లో చేరితే ఇప్పుడు బిఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నప్పుడు ఎవరు ఎవరికీ లోపాయికారిగా వ్యవహారించారో తెలుసుకోవాలన్నారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది కార్మికులు గతకొన్ని రోజులుగా కనిపించకుండ పోతే మంత్రి కొండా సురేఖకి భావోద్వేగం కలుగలేదు కానీ తన ఇంటి కుక్క చనిపోతే భావోద్వేగానికి గురై అంత్యక్రియలు జరిపిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి కుక్కకు ఉన్న విలువ మనుషులకు లేదని ఎద్దేవాచేశారు.తెలంగాణాలో ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీకి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారని అనడానికి ఇది నిదర్శనం అని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గంగుల కొమురెల్లి, సాయిల్ల తిరుపతి బీజేవైఎం నాయకులు ఓరుపుల అంజి, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎల్ శ్రావణి నియామకం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**;బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎల్ శ్రావణి నియమితులయ్యారు ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల విద్య ఉద్యోగ రిజర్వేషన్ల పెంపు పట్ల హర్షం వ్యక్తం చేశారు.. నిన్న మంత్రివర్గ సమావేశంలో బీసీల విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ పెంచుతున్న రిజర్వేషన్లను అమలు జరిగే వరకూ కట్టుదిడ్డమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పెంపుదల వరకు ఓకే.ఇక జనాభా లెక్కల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు సరైన స్టాండ్ తీసుకోలేదు. పకడ్బందీ చర్యలు తీసుకోలేదు. లోప బూయిష్టమైన విధానాలు అవనందించింది.1. కొశ్చనీర్ 77 పాయింట్లు చేశారు. 4 పాయింట్లతో సరిపోతుంది.2. మొత్తం ప్రభుత్వం యంత్రంగాన్ని వినియోగించుకోలేదు. కేవలం నామాత్రంగా ఔట్సోర్సింగ్ వాళ్లను వినియోగించారు. వీరు శ్రద్ధ తీసుకోలేదు.3 రాష్ట్రంలో మొత్తం జనాభా 4 కోట్ల కోట్లకు 10 లక్షల వరకు యున్నట్లు వివిధ ప్రభుత్వ నివేదిక ద్వారా తెలుస్తుంది. ఓటర్ లిస్టు, ప్రకారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థుల జాబితా ప్రకారం 4 కోట్ల 10 లక్షల ఉన్నారు. ఆధార్ నెంబర్ జాబితా ప్రకారం 4. కోట్ల 10 లక్షలు తేలింది. గ్రోత్ రేటు ప్రకారం 4 కోట్లకు పైగా యుంది. కానీ మొన్న సర్వేలో 3 కోట్ల 55 లక్షల మంది తేలింది ఏ ఒక్క చూసిన 4 కోట్లపై రాష్ట్ర జనాభా ఉన్నది. ఇది సరికాదు. ఈ సర్వేలో కేవలం 15 లక్షల మండి కలిశాయి. రీ సర్వే విదాను తప్పు.4. 0 సర్వేలో పొరపాటు జరగకుండా పగడ్బందీగా జరపాలని కోరాము. కానీ చేయలేదు. గతంలో కులగణనలో మిగిలిపోయిన వారు ఈనెల 16 నుంచి 28 వరకు ఆన్ లైన్ టోల్ ఫ్రీ తో నమోదు చేసుకోవాలని కోరారు. చేశారు కానీ 15 లక్షల మంది మాత్రమే రెస్పాన్స్ అయ్యారు. దీని వలన లక్ష్యం నెరవేరదు. రి సర్వే శాస్త్రీయంగా నిర్వహించాలి. కానీ చేయాలి. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ ఉద్యోగాలను ఉపయోగించుకోలేదు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, జనార్ధన్, సుధాకర్, నందగోపాల్ రామకృష్ణ, శ్రీకాంత్ గౌడ్, జయంతి, అనంతయ్య ప్రణీత, సునీత, పృథ్వి రాజేందర్ హరీష్ రాజ్ కుమార్ వేణు తదితరులు పాల్గొన్నారు

# అనుమానంతో భార్యపై భర్త దాడి



కడప చాపాడు మండలం నక్కల దీన్నే బీసీ కాలనీలో అనుమానంతో మహిళపై భర్త దాడి జరిపాడు. కత్తితో దాడి చేయడంతో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. భర్త భాస్కర్ హత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గాయపడ్డ మహిళను ఆసుపత్రికి తరలించారు.

సంఘటన స్థలానికి చేరుకున్న చాపాడు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## ప్రొద్దుటూరులో ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో పోలీసులు తనిఖీలు

### గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



ప్రొద్దుటూరు మార్చి 07: పట్టణంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి), ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలో ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో డి.ఎన్.సి.సి అధికారులు, టూ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## మండుటెండల్లో కూడా చెరువులు మత్తడి దూకిన ఘనత కేసీఆర్ ది

### కాంగ్రెస్ ప్రభుత్వం లో పూర్తిగా ఎండిపోయిన చెరువులు




**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి** కెసిఆర్ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెందిందనిజిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత -సురేష్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం వంజేరపల్లె గ్రామంలోని పూర్తిగా ఎండిపోయిన ఉప్పు కుంట చెరువు ను నాయకులు, రైతులతో కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో కూడా మత్తడు దూకి చివరి ఆయకట్టు వరకు నీరు అందించిన ఘనత కేసీఆర్ కి చెందిందని అన్నారు.

చెరువు పూర్తిగా ఎండిపోవడం వల్ల దాదాపు 200 ఎకరాల పొలాలు పొట్ట దశల్లోనే ఎండిపోతున్నాయని, వెంటనే పొలాలకు నీరు అందించాలని సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పంట పొలాలకు నీరు అందించిన రైతన్నల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పశువులు తాగడానికి కూడా కనీసం నీళ్లు లేవని గొర్ల కాపర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రావు ,నాయకులు కమలాకర్ రావు,రవి,రాజు,తిరుపతి,మహేష్ గంగారెడ్డి, శంకర్, సురేష్,హరీష్ యాదవ్ సంఘ అధ్యక్షుడు ధర్మయ్య, రైతులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సంయుక్త రెడ్డి తన రంగంలో నిజమైన మార్గదర్శకురాలు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది ప్రపంచవ్యాప్తంగా మహిళల అద్భుతమైన విజయాలు, బలం మరియు స్థితిస్థాపకతను గుర్తించి జరుపుకునే రోజు. మహిళలు మన ప్రపంచాన్ని లెక్కలేనన్ని విధాలుగా రూపొందిస్తూనే ఉన్నారు. సమాజానికి వారి సహకారాన్ని గౌరవించడానికి మరియు లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబించడానికి ఈ అవకాశాన్ని మనం ఉపయోగించుకుందాం. మనం ఎంత దూరం వచ్చామో జరుపుకుంటూనే, మహిళలు సమాన అవకాశాలు, స్వేచ్ఛ మరియు వారి కలలు మరియు ఆశయాలను కొనసాగించడానికి మద్దతు ఉన్న ప్రపంచం కోసం వాదించడం కొనసాగించడం చాలా అవసరం.

ఈరోజు, మహిళల స్వచ్ఛను విస్తృతం చేయడానికి, అడ్డంకులను ఛేదించుకోవడానికి మరియు ప్రతి స్త్రీ మరియు బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే అవకాశం ఉన్న ప్రపంచాన్ని సృష్టించడానికి ఐక్యంగా ఉందాం. హైదరాబాద్లోని ప్రముఖ సంతానోత్పత్తి నిపుణులలో ఒకరైన డాక్టర్ సంయుక్త రెడ్డి వంటి ఆరోగ్య సంరక్షణలో మహిళలు చేసిన అద్భుతమైన విజయాలను తెలుసుకుందాం . ప్రసూతి మరియు గైనకాలజీలో, వంధ్యత్వంలో 22 సంవత్సరాలకు పైగా అద్భుతమైన అనుభవంతో , డాక్టర్ సంయుక్త రెడ్డి తన రంగంలో నిజమైన మార్గదర్శకురాలు.

ఆమె వరంగల్లోని KIMS నుండి M.B.B.S పూర్తి చేసి, KIMS బెంగళూరు నుండి D.G.O పట్టా పొందింది. అదనంగా, ఆమె జర్మనీ మరియు USAలోని ప్రఖ్యాత సంస్థల నుండి పునరుత్పత్తి వైద్యంలో ఫెలోషిప్లతో తన నైపుణ్యాన్ని మరింత పెంచుకుంది మరియు ముంబైలోని అకోలాలో లాపరోస్కోపీలో శిక్షణ పొందారు.

డాక్టర్ సంయుక్త రెడ్డి 'మైల్డ్ IVFఎ హోప్ ఫర్ ఉమెన్ విత్ పూర్ ఓవేరియన్ రిజర్వ్' వంటి పరిశోధనా పత్రాలను ప్రచురించారు. 2004 నుండి, ఆమె

10,500 IVF కేసులను మరియు 31,000 కంటే ఎక్కువ IUI కేసులను విజయవంతంగా నిర్వహించింది, అంతేకాకుండా రోజుకు 50 నుండి 60 అల్ట్రాసౌండ్ స్కాన్లను నిర్వహించింది – ఇప్పటివరకు మొత్తం 1 లక్షకు పైగా అల్ట్రాసౌండ్ విధానాలు చేసారు.

ప్రస్తుతం, డాక్టర్ సంయుక్త రెడ్డి సంయుక్త ఫెర్టిలిటీ సొల్యూషన్స్ను నడుపుతున్నారు, సంతానలేమితో బాధపడేవారికి వ్యక్తిగత IVF చికిత్సలను అందిస్తున్నారు సంతానలేమి పట్ల ఆమెకు అంకితభావం మరియు నిబద్ధత నిజంగా స్ఫూర్తిదాయకం, మరియు మహిళలు తమ మాతృత్వ కలలను సాకారం చేసుకోవడంలో ఎంచుకొనే మొదటి హాస్పిటల్ సంయుక్త ఫెర్టిలిటీ సొల్యూషన్స్ను సంప్రదించండి: 7674 009 066

ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు ప్రతిరోజు డాక్టర్ సంయుక్త రెడ్డి వంటి మహిళల బలం, స్థితిస్థాపకత మరియు శ్రేష్ఠతను గౌరవిద్దాం.

# మంతూర్ లో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహం ప్రతిష్టాపన వేడుకలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 7. ( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అందోల్ నియోజకవర్గ పరిధిలో గల పుల్కల్ మండలం మంతూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన, శ్రీ మల్లికార్జున స్వామిదేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన, మహోత్సవం నిన్న గురువారం ఘనంగా నిర్వహించారు, అనంతరం దేవత పూజ, ప్రతిష్టాంగ హోమాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలమధ్య శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్టాపన, కార్యక్రమాలు కనుల పండుగల జరిగింది, ఈ సందర్భంగా, యంత్ర, విగ్రహ, ధ్వజశిఖర ప్రతిష్టాపన, దృక్బలి, పూర్ణాహుతి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదా వితరణ, కార్యక్రమాలు చేపట్టారు, ఈనెల 4వ, తేదీ నుండి ప్రారంభమైన కార్యక్రమాలు 7,వ తేదీ, గంగకు పోవుట,8,న బోనాలు,, 9,న మల్లన్న,భ్రమరాంబ,కేతకి, కళ్యాణం,10,న నాగవెల్లి వేషాలు, ఉన్నిగోలు సల్లలు చేయుట,11, న కడపలు కడుగుట, వంటి కార్యక్రమాలు జరగనున్నాయి, ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మండల కురుమ సంఘం మండల అధ్యక్షులు, పడమటి రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని, మొక్కలు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఇందూర్ మహారాజ్,చిన్న మల్లికార్జున స్వామి, మల్లికార్జున దేవస్థానం చైర్మన్ సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి మహిపాల్, ఉపాధ్యక్షులు నర్సింలు, కోశాధికారి మల్కయ్య, గ్రామ మరియు పుల్కల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# పండితాపురంలో నేటి నుండి జాతరకు ముస్తాబైన శివాలయం కార్యక్రమం లో మేకల మల్లిబాబు యాదవ్ ధనియాకుల హను మంతరావు



**ఇల్లందు ప్రతినిధి మార్చి 7(ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం శుక్రవారం నుండి 11 వ తారీకు వరకు కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో జరిగే శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా జాతర కార్యక్రమం నాలుగు రోజులపాటు ఘనంగా జరుగుతుందని గ్రామ పెద్దలు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు తెలిపారు. శివాలయం ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా పెద్దలంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయంగా అభివర్ణించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి తర్వాత తొమ్మిది రోజులకు పండితాపురం గ్రామంలో అనాది నుండి శివాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ%శీ% నిర్వహించబడుతుందని, ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడలి తీర్థాల జాతర తర్వాత అతిపెద్ద జాతర గ్రామంలో జరుగుతుందని, ఈ జాతరలో దాదాపు నాలుగైదు జిల్లాల నుండి దాదాపు 50 వేల మంది భక్తులు పాల్గొంటారని, సాంస్కృతిక కార్యక్రమాలతో , ఊరేగింపు కార్యక్రమాలతో జాతర ఘనంగా నిర్వహించబడుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోఆలయ పూజారి సుగంధం రామలి%శీ%గేశ్వరశర్మ,, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ అంబటిపూడి వెంకటయ్య, మేకల మల్లికార్జునరావు, కొమ్మిని శ్రీనివాసరావు భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దొడ్డ వేణు, జన్నారపు లింగయ్య, పసుమర్తి సత్యం, అంబడిపూడి శ్రీనివాసరావు, బత్తుల ఉపేందర్ శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గాడి పల్లి సైదులు దొడ్ల మల్లేష్ దండగల దేవేంద్ర అయితన బోయిన సత్యం భానోత్ భీముడు, బత్తుల వీరబాబు, బత్తుల నాగరాజు చల్ల మల్లయ్య మొగిలి శ్రీను, బోడ శ్రీను, శబరి నాథ్, దొడ్ల నాగేశ్వరరావు, జలగం శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు

# మణికొండలో భూగర్భ జలాల అమ్మకాలు, అసాంఘిక చర్యలు.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 మార్చి 2025** గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్లి శుక్రవారం రోజున భారత రాష్ట్ర సమితి మణికొండ పార్టీ నాయకులు సాయి గౌతమ్ నగర్, పుప్పాలగూడ ప్రాంత%శీ%లో తిరిగి స్థానిక సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ గావించిన దరిమిలా ముష్కిం చెరువు చుట్టూతా పెద్ద పెద్ద కాంప్లెక్స్ కడుతున్నారని అట్టి వాటి డ్రైనేజీ మొత్తంగా చెరువులో కలుపు తున్నారని, చెరువు స్థలం ఇప్పటికే కొంత మేర అన్యాక్రాంత మైనదని అందువలన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి డ్రోన్ సర్వే చేసి ఫుల్ ట్యాంక్ లెవెల్ తో పాటు బఫర్ జోన్ లను కాపాడుతూ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయ వలసిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు చెబుతున్నారు, మొత్తంగా చెత్తా చెదారంతో నిండి ఉన్న కారణంగా దోమల బెడదతో ప్రజలందరూ అనారోగ్యం పాలవుతున్నారని అందుకు గాను దోమల పెరుగుదల నివారణకు వెంటనే డ్రోన్ ద్వారా మందు కొట్టాలని అభిప్రాయం తెలియ చేసారు, ముష్కిం చెరువు పరిసర ప్రాంతాలలో లెక్కకు మించి బోరింగ్ లు వేసి భూగర్భ జలాలు అడుగంటి పోయే విధముగా నీటిని తోడి రాత్రి పగలు నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్మకాలు చేపట్టడం జరుగుతున్నదని, ముష్కిం చెరువు ప్రక్కన ఉన్న కాలి స్థలంలో రాత్రి కాగానే కొంతమంది అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని లో గొంతుతో చెప్పడం జరిగినది, ప్రస్తుత కాలంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక విద్యార్థులు పరీక్షలకు సక్రమముగా చదవలేక పోతున్నారని వాపోయారు. తదుపరి బీ.ఆర్.సి నుండి మై హోమ్ అవతార్ వరకు మొదలెట్టి అసంపూర్తిగా ఉన్న రదారిని వెంటనే పూర్తి చేయాలని స్థానికులు వివరించినారు. నీటి ట్యాంకర్ల రవాణా చప్పుళ్లతో, కరెంట్ లేమితో, అసాంఘిక కార్యకలాపాల చప్పుళ్లతో రాత్రుల్లు నిద్ర కూడా సరిగా పోవడం లేదని భయ భ్రాంతులతో పుట గడుపు తున్నామని తమ ఆవేదనను తెలియ పరచినారు.

కావున చెరువు ఆక్రమణకు గురికాకుండా, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై, అక్రమ నీటి సరఫరా దారులపై సంబంధిత అధికారులు స్పందించి తగిన నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, గోరికంటి విఠల్, సంఘం శ్రీకాంత్, బండమీది మల్లేష్, మాల్యాద్రి నాయుడు, షేక్ ఆరీఫ్, దిలీప్, కందట ప్రవీణ్, సుమనళిని, భాను చందర్, మహేందర్, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి, తిరుపతి, రాజేంద్ర ప్రసాద్, యాలల కిరణ్ తది తరులు తెలియ పరచడం జరిగినది.

# జగిత్యాలలో ఆశా వర్కర్ పై అత్యాచారం చేసిన నిందితున్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ 07 :** జగిత్యాల జిల్లాలో దళిత ఆశా కార్యకర్త మీద ఫిబ్రవరి 27వ తేదీన శివరాత్రి పండుగ డ్యూటీ చేసి ఇంటికి తిరిగి వెలుతున్న సందర్భంలో జరిగిన అత్యాచారం,దాడిని సిఐటియు లక్షెట్టిపేట కమిటిగా తీవ్రంగా ఖండిస్తు లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ప్లే కార్డులతో నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...నిందితున్ని వెంటనే ఎస్ సీ,ఎస్ టీ చట్టంలోని సెక్షన్స్ ప్రకారం కఠినంగా శిక్షించాలని, బాధిత ఆశా వర్కర్ కు చట్ట ప్రకారం కాంపన్సేషన్ ఇవ్వాలని ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో జరిగిన ఈ సంఘటన అత్యంత బాధాకరమని సిగ్గుచేటని అన్నారు.ఈ నేరానికి పాల్పడిన నిందుతిన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ అత్యాచార సంఘటనలు దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. బేటీ బచావో బేటీ పఢావో లాంటి పథకాల ద్వారా మహిళలను ప్రసన్నం చేసుకోజూస్తున్న ప్రభుత్వం దేశంలో మహిళలకు, చిన్నారులకు రక్షణ,భద్రత కల్పించడంలో సంపూర్ణంగా విఫలమైందన్నారు.ఓవైపు మహిళలు పగటిపూట పని చేస్తుంటేనే రక్షణ కరువైన పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం మరో వైపు పాత కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూ మహిళలు రాత్రుల్లు కూడా పని చేయాలనడం మహిళల రక్షణను గాలికొదలడమే అవుతుందన్నారు.కాబట్టి కొత్త లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,పాత కార్మి చట్టాలనే బే షరతుగా కొనసాగించాలన్నారు.షీ టీంలు,సఖి సెంటర్ల వలన ఎంతమందికి సర్వీసు అందుతుందని,వాటి సంఖ్యను పెంచాలన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసు బలగాలలో మహిళా సిబ్బంది కేవలం 10% మాత్రమే ఉందని, మహిళా సిబ్బందిని 33 శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్భయకు నిధులు సరిపడా లేవనీ,దిశ చట్టం యాపు వరకే పరిమితమైందని విమర్శించారు.కాబట్టి మహిళల రాత్రి షిఫ్ట్ లను రద్దు చేయాలని,రోజుకు ఎనమిది గంటల పనిదినాన్ని అమలు చేయాలన్నారు.ముఖ్యంగా అశాలు గర్భిణీ స్త్రీల ప్రసవం కోసం అర్ధరాత్రుల్లో సైతం పేషంటుతో దవాఖానాకు వెల్లేలా నిబంధనలు పెట్టారని ఈ నిబంధన సవరించి ఆశాల చేత రాత్రిపూట పని చేపించే మరియు అదనపు పనులు చేపించే విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. ఆశాలందరికీ రక్షణ కల్పించాలన్నారు. జగిత్యాలలో దళిత ఆశా మీద జరిగిన అఘాయిత్యానకి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియుగా నిరసన తెలియజేస్తున్నామని,వెంటనే ప్రభుత్వం బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని, మెరుగైన వైద్యం అందించి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని,బాధితురాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, నిరుపేదరాలైన ఆమెకి ఇల్లు కట్టించిఇవ్వాలని, సమాజంలో గౌరవంగా జీవించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వమే చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జ్యోతి,లక్ష్మి,సతీష్,చిట్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ వర్గానికి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలి



**ఖమ్మం ప్రసినిది మార్చి07 (ప్రజాబలం)** ఖమ్మం ముస్లిం మైనార్టీ వర్గానికి ఎమ్మెల్యేలు కోటాలో ఎమ్మెల్సీ కేటాయించాలని మహ్మద్ రసూల్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు క్యాబినెట్ లో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఎంతమంది మైనారిటీలు కాంగ్రెస్ పార్టీలో ఏళ్లుగా పనిచేస్తున్న ఒక్క నామినేటెడ్ పోస్ట్ ఇవ్వలేదన్నారు. 14 శాతం ముస్లిమ్స్ లో ఉన్న రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరగటం లేదని ఆరోపించారు.నామినేటెడ్ పదవులలో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 07 :** గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %ఌ% వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శు క్రవారం రోజున దండేపల్లి ఎంపీడీవో ప్రసాద్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాలలో పారిశుద్ధం మంచినీటి సరఫరా వీధిలైట్లు దంపింగ్ యార్డ్స్ హరితహారం పల్లె ప్రకృతి వనాలు వైకుంఠ దామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటి వ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న నేటికీ పనికి భద్రత శ్రమకు తగిన వేతనం ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదు.ఇస్తున్నది అతి తక్కువ వేతనాలు అవి కూడా నెలల తరబడి చెల్లించకపోవడంతో కార్మికుల అప్పులపాలై అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సంవత్సరాల గడిచిన ప్రభుత్వం కార్మిలకు ఇచ్చేటువంటి యూనిఫాంలు సబ్బులు బెల్లం చెప్పులు ఇప్పటివరకు ప్రభుత్వం ఇవ్వలేదు.కాబట్టి గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి కనీసం 26,000 చెల్లించాలి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. కారోబార్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలి.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలి లేకుంటే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చిట్యాల నవీన్, ఓరగంటి రాజలింగం భూమేష్ సత్తన్న మురళి లక్ష్మి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# పలకరించి 13 వేల రూపాయల దోపిడీ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 7,( ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: నెల రోజుల కిందట పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డి పేట, రాయికోడ్, మంతూర్, ఇలా వివిధ గ్రామాలలో రగ్గులు అమ్ముతాం గ్యాస్ పోయిలు రిపేర్ చేస్తామంటూ గ్రామాల్లోకి వచ్చి ఇంతకు ముందు పలు గ్రామాలలో దొంగతనలు చేసిన విషయం పలువురికి తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు దొంగలు కొత్త తరహాలో దొంగతనాలు ప్రారంభించారు, దారి గుండా వెళు తున్న వారిని గుర్తుతెలియని వ్యక్తులు అటకయించి ఆపి భయపెట్టి,13, వేల రూపాయలు దోచుకున్న సంఘటన జోగిపేట పట్టణంలో చోటు చేసుకుంది,స్థానిక ఎస్సై పాండు,కథనం ప్రకారం, బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల అను కిషోర్, జోగిపేట బస్టాండ్ లో బస్సు దిగి మార్కెట్ నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు, ఆపి భయపెట్టి, 13 వేల రూపాయలు దోచుకున్నారని , బాధితుని ఫిర్యాదు మేరకు వారిని గుర్తించినట్టు తెలిపారు,వారు కర్ణాటక రాష్ట్రానికి చెందిన, శివకుమార్, కాగా జహీరాబాద్ కు చెందిన, ఇలాస్ పూర్ ఆకాశలు, గా గుర్తించి, జోగిపేట ఎస్సై పాండు, వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు..

# సంగారెడ్డి జిల్లా కోర్టులో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 07(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/బార్ అసోసియేషన్ ఆధ్యర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,న్యాయ వాదులందరికి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో న్యాయమూర్తులకు,మహిళ న్యాయవాదులకు మరియు మహిళ ఉద్యోగులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కోర్ట్ గౌరవ ప్రధాన జిల్లా నాయమూర్తి భవాని చంద్ర, మరియు ఇతర న్యాయమూర్తులు మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.విష్ణువర్ధన్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్,రమేష్,అశోక్, ఆంజనేయులు,లలిత,మాధవి,వీర మహేందర్, నిజామోద్దీన్,జ్ఞానోబా,పెంటయ్య, రమాదేవి, వినోద్ కుమార్,విజయ్ కుమార్ మరియు సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ముస్లింలందరికి రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫా అందించాలి

## -కలెక్టర్ వినతి పత్రం అందజేసిన మైనారిటీ నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 7:**రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కోరుతూ గురువారం బిఆర్ఎస్ మైనారిటీ సెల్ స్టేట్ సెక్రటరీ ఎం.డి అబ్బాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్ నికలిసి వినతి పత్రం అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మజీదులకు రంగులు వేయడానికి ఆర్థిక సాయం అందించాలని ప్రతినెల వేతనాలు రావడం లేదని వాటి సత్వరమే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఇచ్చేవారని గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ముస్లింలకు అందించాలని వారు విన్నవించారు. వీరి వెంట ఎం. డి నసీరుద్దీన్, ఎం. డి ఫిరోజ్, ఎం.డి మజార్ సలావుద్దీన్, ఎం.డి ఖాజా మైనొద్దిన్ లు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్ స్వీపర్స్,పేషంట్ కేర్, సెక్యూరిటీ సమస్యలు పరిష్కారం చేయాలి




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 07 :** యునైటెడ్ మెడికల్ %ఌ% హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం రోజున లక్షెట్టిపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరిడెంట్ శ్రీనివాస్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఔట్సోర్సింగ్ సిబ్బంది,పేషంట్ కేర్, శానిటేషన్,స్వీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్ తదితర సిబ్బందికి వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి వారి కుటుంబాలను అదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. రాష్ట్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మెడికల్ కాలేజీలు మరియు వైద్య విధాన పరిషత్ విభాగం పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా హాస్పిటల్స్, జిల్లా ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,పేషంట్ కేర్, శానిటేషన్,స్వీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్ చాలా సమస్యలతో బాధపడుతున్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్ చాలా ఇబ్బందులు పెడుతున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం వేతనాలు చెల్లించకుండా తక్కువ చెల్లిస్తున్నారు. అన్ని హాస్పిటల్స్లో ప్రభుత్వం నిర్ణయించిన రూ.16,600/-లలో కార్మికుడికి,రూ.12,093/-లు చెల్లించి మిగిలినవి పిఎఫ్, ఈఎస్ఐ ఖాతాలలో జమ చేయవల్సి ఉంది.కానీ కాంట్రాక్ట్ సంస్థలు అన్నీ కుమ్మక్కై రాష్ట్రవ్యాప్తంగా రూ.10,500/-లు, రూ.11,000/-లు మాత్రమే చెల్లిస్తున్నారు.లక్షల రూపాయలు కార్మికుల డబ్బు కాజేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం చెల్లించే విధంగా హాస్పిటల్స్ అధికారులకు, కాంట్రాక్టర్లకు తగిన ఆదేశాలు ఇవ్వగలరు. ఇవ్వని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోగలరని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వర్కర్స్ పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలు అరికట్టాలి...

## వ్యవసాయానికి విద్యుత్ కోతలు లేకుండా ఇవ్వాలి

## వేలాడుతున్న వైర్లు సరి చేయాలి

## రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు

## విద్యుత్ యస్.ఈ కి వినతి పత్రం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 07(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/వ్యవసాయానికి విద్యుత్ కోతలు అరికట్టాలని,వేలాడుతున్న వైర్లు సరి చేయాలని రైతు సంగం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు జిల్లా విద్యుత్ శాఖ యస్. ఈ. శ్రీనాథ్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు జిల్లా వ్యవసాయంకు విద్యుత్ కోతలు అరికట్టి నాణ్యమైన విద్యుత్ ను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరెంట్ కోతల వలన కొండాపూర్, సంగారెడ్డి కంది సదాశివపెట్, పుల్కల్ చౌతాకూర్ హతనురా మండలంలో బోర్ మోటార్ ఖాళీ పోయి,పంటలు ఎండిపోయి రైతులు నష్ట పోతున్నారని అన్నారు.రైతుల పై అదనపు భారం పడుతున్న దని అన్నారు.అనేక చోట్ల విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని వాటిని సరి చేయాలని అన్నారు.మండలాలలో విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంచాలని అన్నారు,విద్యుత్ సమస్యను పరిష్కారం చేస్తామని యస్ ఈ హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమం రైతు అధ్యక్షులు రాజయ్య, నాయకులు శ్రీనివాస్,మాణిక్ రెడ్డి,అశోక్ రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందించాలి

## -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 7:** చెన్నూరు నియోజకవర్గంలోని జైపూర్ మండలం రామారావు పేట గ్రామపంచాయతీ గుత్తదారుపల్లె ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని వారికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇప్పించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నీ కలిసి వినతి పత్రం అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ లో వ్యవసాయ భూములు ఇండ్లు కోల్పోయిన వారిని అప్పటి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఎన్నిసార్లు ఆఫీసులో చుట్టూ తిరిగిన పట్టించుకోకుండా కాలయాపన చేసిందన్నారు.%RC.NO. దీ%/162/2015, 2015 సంవత్సరంలో అప్పటి తాహసిల్దార్, ఆర్డీవో ఎంక్వయిరీ చేసిన లిస్టు మరియు ఆర్.సి నెంబర్ బి /397/2017 , 2017అప్పటి మరో తహసీల్దార్, అర్. డి. ఒ, ఎంక్వరీ చేసిన ఇప్పటి దాకా నష్ట పరిహారం అందలేదన్నారు,అంతే కాకుండా నష్టపరిహారం చెల్లించకుండానే ఇండ్లను కులగొట్టారని, నిర్వాసితులను బెదిరిస్తూ తాత్కాలికంగా సింగరేణి క్వార్టర్స్ కేటాయిస్తూ దళితులైన అందర్నీ బెదిరిస్తూ ఇండ్లు ఖాళీ చేపిస్తున్నారన్నారు.కాబట్టీ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, సింగరేణి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ముడిమడుగుల రాజేందర్, కొండ రామకృష్ణ, జూమ్మిడి కిష్టయ్య, సల్లూరి విజయలక్ష్మి, కోట పోచమ్,జాడీ లక్ష్మి, కోట మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు సన్మానం ,డోర్స్ ఆద్వర్యంలో కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 07(ప్రజాబలం ప్రతినిధి)**అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా డోర్స్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను సన్మానించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పలువురు మహిళా ఉద్యోగులను శుక్రవారం డోర్స్ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఉద్యోగులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డోర్స్ అధ్యక్షుడు జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వివరించారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగిణులు సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధాబాయినీ సన్మానించారు.

## మందమర్రిలో అజ్ని ట్రేన్ హాల్టింగ్ పై హర్షాతిరేకాలు
## -ఎంపీ ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలభిషేషకం




**ప్రజా బలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చ్ 7** :మందమరి రైల్వేస్టేషన్ లో కాజీపేట టు బల్లర్ష ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ రైలు స్టాప్ నిలుపుదలకు అధికారులు ఉత్తర్వులు ఇచ్చినందుకు పరిషయ వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల నర్సింగ్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లో ఎంపీ ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ట్రైన్ ను రద్దు చేయడంతో మందమర్రి పట్టణ మండల పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. బెల్లంపల్లి రవీంద్రఖని రైల్వే స్టేషన్ కు వెళ్లి రైలు ఎక్కి ప్రయాణాలు కొనసాగించడం జరిగిందని అన్నారు..సమస్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్ గారి ఆధ్వర్యంలో శ్రీపతినగర్ బస్తీ పెద్దమనుషులు - కాంగ్రెస్ పార్టీ నాయకులు - ఆటో డ్రైవర్లు

ఈ రైలు మందమర్రి రైల్వేస్టేషన్లో హాల్టింగ్ కోసం పలుమార్లు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి కి. పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కు విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.ఇట్టి సమస్యపై వంశీకృష్ణ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నీ కలిసి మందమర్రి రైల్వేస్టేషన్లో కాజీపేట టు బల్లర్ష రైలు హాల్టింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ప్రత్యేకంగా చోరవ తీసుకొని మందమర్రి రైల్వేస్టేషన్లో సింగరేణి ప్యాసింజర్ హాల్టింగ్ ఇప్పించవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో

కుండే రామకృష్ణ, భోగి వెంకటేశ్వర్లు, పోలు సంపత్, రామసాని సోమయ్య, కిష్టయ్య, శనిగారపు చంద్రయ్య, కోల రాజిరెడ్డి, అన్న మదనయ్య, రామసాని సురేందర్, సముద్రాల సంపత్, ఎనగందుల వెంకన్న, చింతల రాజులు ఉన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి ::
## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలి
### మండలాల్లో అవసరమైన మేర బృందాలను రూపొందించాలి
### మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ
### ఎల్.ఆర్.ఎస్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్




**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 07:(ప్రజా బలం ప్రతినిధి)**ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను మార్చి చివరి లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎల్.ఆర్.ఎస్ పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ,రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 42 వేల 942 దరఖాస్తులు రాగా 23 వేల 515 దరఖాస్తులు ఆమోదించామని,1230 దరఖాస్తులు తిరస్కరించామని అన్నారు. ప్రస్తుతం ఎల్ 1 వద్ద 6776 దరఖాస్తులు, ఎల్ 2 వద్ద 385 , ఎల్ 3 వద్ద 76 పెండింగ్ ఉన్నాయని, వీటిని మార్చి చివరి నాటికి పరిష్కరించాలని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ స్క్రూటినీ పూర్తి చేసుకుని ఆమోదించిన దరఖాస్తుదారుల ను ఫాలో అప్ చేయాలని అన్నారు.జిల్లాలో 23 వేల 515 దరఖాస్తులు రుసుం చెల్లింపు కోసం ఆమోదిస్తే ఇప్పటి వరకు 184 మాత్రమే ఫీజు చెల్లించారని, మిగిలిన దరఖాస్తుదారులు మార్చి 31 లోపు రుసుం చెల్లించి ప్రభుత్వం అందించే 25 శాతం రాయితీ వినియోగించుకునేలా చూడాలని అన్నారు.పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందంలో నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్/ పంచాయతీ కార్యదర్శి ఉండాలని అన్నారు. మండలంలో అవసరమైన మేర లాగిన్ అందించడం జరుగుతుందని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ ఎన్ని దరఖాస్తుల స్క్రూటినీ జరుగుతుందో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు.భూ క్రమ బద్ధీకరణలో భాగంగా ప్రభుత్వ భూములలో, నీటి వనరుల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో క్రమబద్ధీకరణకు అనుమతించి నట్లయితే పెద్ద పొరపాటు అవుతుందని, ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ధృవీకరణ చేయాలని, బృందంలో ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తును పూర్తి స్థాయిలో స్క్రూటినీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.భూ క్రమబద్ధీకరణ లో ఎక్కడైనా అవతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం మండలాల వారిగా కలెక్టర్ సమీక్షించి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టిన చర్యల గురించి రివ్యూ చేశారు.ఈ సమావేశంలో డిపిఓ శేషాద్రి, ఆన్సర్ ఎంపిడిఓలు ,తహసిల్దార్లు, నీటి పారుదల శాఖ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి...
## కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 7 (ప్రజాబలం న్యూస్)** మార్చి 7 వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఐదు లక్షలు ఎన్ఆర్ఐ ఈజీఎస్ పది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మరమ్మతులు జరుగుతున్నాయని వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి తెలిపారు,గల్లి గల్లి లో సిసి రోడ్లు పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని తెలిపారు గల్లి గల్లి సిసి రోడ్డు టెంపుల్స్ ముందు సిసి రోడ్లు వేయడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు అని వికారాబాద్ జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు

# బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే సంక్షేమం సాధ్యం

### -ఉద్యోగుల పని సంస్కృతి మెరుగు పడాల్సిన అవసరం ఉంది
### -38వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 7:**పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని.. అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతోపాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు.

సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు. భూగర్భనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. గైర్హాజరీలు చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని. కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ




అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన కోరారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లో సింగరేణి తరఫున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనకు ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్ డి.ఎం.సుభానీ, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం శ్రీమతి కవితా నాయుడు, జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియా నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక ఉత్పత్తి సంబంధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

సంస్థ ఛైర్మన్ పని విధానానికి ప్రశంసలు

ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్ గా కంటే కార్మిక నాయకునిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.. గతంలో కార్మికులు ఛైర్మన్ ని కలవడం అనేది ఎంతో అసాధ్యంగా ఉండేదని, అయితే ఎన్.బలరామ్ ను అందరూ కలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆయన నిర్వహించిన చైతన్య యాత్రలో కార్మికులు నుండి అనేక సలహాలను ఆయన స్వయంగా విన్నారని, వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

## సాగు నీటి సరఫరా పై వ్యవసాయ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి.శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, తో కలిసి మండల వ్యవసాయ అధికారులు మరియు వ్యాసాయ శాస్త్రవేతలతో సాగునీటి వినియోగంపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్షించారు. వరి పంటకు అందుతున్న సాగు నీటి వినియోగ పరిస్థితిని, రిజర్వాయర్ల లోని నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ సంబంధిత మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉద్యోగులను ఘనంగా సత్కరించిన జెడ్పి సీఈవో ఎల్లయ్య.



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి** :-మహిళా శక్తిని, యుక్తిని చాటిచెప్పేలా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని జడ్పీ సీఈఓ ఎల్లయ్య తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో

జడ్పీ సీఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సీఈఓ ఎల్లయ్య, కార్యాలయ ఉద్యోగులు కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ ఎల్లయ్య మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలతో సహా వివిధ రంగాల్లో మహిళామణులు సాధించిన విజయాలను గుర్తించి, గౌరవించేందుకు.. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది సమగ్రాభివృద్ధి దిశగా ముందడుగు వేసేలా ప్రోత్సహించేందుకు ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుందని వివరించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com